


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 15-09-2020 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 44 సంచిక : 06 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్ట్‌ల సాధనపై

# ఎంపీలకు సీఎం దిశానిర్దేశం

**పార్లమెంటు సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ**



అమరావతి : రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై సీఎం వైయస్ జగన్, పార్టీ ఎంపీలకు దిశా నిర్దేశం చేశారు. మంత్రి అనిల్‌కుమార్ యాదవ్, ఎంపీ నందిగం సురేష్, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ సలహాదారు (కమ్యూనికేషన్స్) జీవీడీ కృష్ణమోహన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ ఎంపీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రం నుంచి రావాల్సినవన్నీ రాబట్టడంతో పాటు, ప్రత్యేక హెూదా సాధన కోసం నిరంతరం ప్రయత్నం చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఆ దిశలో ఈ పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించాలని పార్టీ భావిస్తోంది. సీఎం వైయస్ జగన్ నిర్దేశం మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పలు నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యంగా ప్రత్యేక హెూదా సాధన కోసం అవకాశం ఉన్న ప్రతి చోటా ఈ అంశాన్ని ప్రస్తావించనుంది.

**దిశ చట్టానికి ఆమోదముద్ర:**

ఏపీ దిశ బిల్లు. క్రిమినల్ లా (ఏపీ అమెండ్‌మెంట్) బిల్లు-2019తో పాటు, ప్రత్యేక దిశ కోర్టుల ఏర్పాటును కేంద్ర హెూం శాఖ ఆమోదించిన తర్వాత, రాష్ట్రపతి ఆమోదం కూడా పొందాల్సి ఉంది. కాబట్టి వాటిని ఈ సమావేశాల్లో ప్రస్తావించాలని వైయస్సార్‌సీపీ ఎంపీలు నిర్ణయించారు.

**పోలవరం నిధులు:**

పోలవరం ప్రాజెక్టు పనులకు సంబంధించి రూ.3232 కోట్లు రీయింబర్స్‌మెంట్ కింద రావాల్సి ఉండడంతో పాటు, ప్రాజెక్టు పనులకు ఇంకా రూ.30 వేల కోట్లకు పైగా నిధులు వ్యయం చేయాల్సి ఉన్నందున, వాటి గురించి కూడా ఈ సమావేశాల్లో ప్రస్తావించనున్నారు. ప్రాజెక్టులో 41.5 మీటర్ల ఎత్తులో నీరు నిల్వ చేయడం కోసం రూ.3 వేల కోట్లు ఆర్ అండ్ ఆర్ కింద ఖర్చు చేయాల్సి ఉన్నందు వల్ల, వెంటనే అన్ని నిధులు కోరాలని పార్టీ ఎంపీలు నిర్ణయించారు.

**జీఎస్టీ పరిహారం:**

వస్తు సేవల పన్ను (జీఎస్టీ) పరిహారం కింద రూ.3622 కోట్లు రావాల్సి ఉన్నందున, ఆ నిధుల కోసం పట్టు బట్టాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు భావిస్తున్నారు.

**యూఎల్‌బీ పెండింగ్ నిధులు:**

14వ ఆర్థిక

తరువాయి 2లో..

## 7,956 కొత్త కేసులు.. 60 మరణాలు

**ఏపీలో కరోనా.. 93,204 యాక్టివ్ కేసులు**

అమరావతి: ఏపీలో కరోనా కేసుల సంఖ్య కాస్త తగ్గుముఖం పట్టింది. గత కొన్ని రోజులుగా సగటున రోజుకు సుమారు 10వేల కేసులు వస్తుండగా.. ఈరోజు ఆ సంఖ్య తగ్గింది. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ బులెటిన్ విడుదల చేసింది. ఒక్కరోజులో 61,529 నమూనాలను పరీక్షించగా 7,956 మందికి కరోనా సోకినట్లు నిర్ధారణ అయింది. దీంతో ఇప్పటి వరకు రాష్ట్రంలో నమోదైన కరోనా కేసుల సంఖ్య 5,75,079కి చేరింది. 24 గంటల వ్యవధిలో 60 మంది మృతిచెందారు. చిత్తూరు జిల్లాలో 9 మంది, అనంతపురం 7, కర్నూలు 5, ప్రకాశం 5, విశాఖపట్నం 5, తూర్పుగోదావరి 4, కడప 4, కృష్ణా 4, శ్రీకాకుళం 4, విజయనగరం 4, పశ్చిమగోదావరి 4, నెల్లూరు 3, గుంటూరులో ఇద్దరు మరణించినట్లు బులెటిన్‌లో పేర్కొన్నారు. తాజా మరణాలతో రాష్ట్రంలో కరోనాతో మృతిచెందిన వారి సంఖ్య 4,972కి చేరింది. ప్రస్తుతం 93,204 యాక్టివ్ కేసులున్నాయి. గత 24 గంటల్లో 9,764 మంది కొవిడ్ నుంచి కోలుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 46,61,355 నమూనాలను పరీక్షించినట్లు వైద్యఆరోగ్యశాఖ వెల్లడించింది.

### అందరికీ టీకా అందాలంటే

## నాలుగేళ్లు పడుతుంది

**: అదర్ పూనావాలా**

పుణె: భూమిపైనున్న అందరికీ కొవిడ్ టీకా అందాలంటే కనీసం నాలుగు నుంచి ఐదేళ్ల వరకు పట్టొచ్చని సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా(ఎస్ఐఐ) సీఈవో అదర్ పూనావాలా అభిప్రాయపడ్డారు. 2024 వరకు అందరికీ వ్యాక్సిన్ అందే అవకాశముందన్నారు. ఔషధ కంపెనీలు ప్రపంచ జనాభాకు సరిపోయేటంత వ్యాక్సిన్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి లేవని చెప్పారు. మీజిల్స్ టీకాల మాదిరిగా టూ డోస్ ప్రోగ్రాం చేపడితే 15 బిలియన్ మోతాదుల కొవిడ్ వ్యాక్సిన్లు అవసరం ఉంటాయని వివరించారు. అలాగే, వ్యాక్సిన్‌ను 1.4 బిలియన్ల ప్రజలకు సురక్షితంగా వేసేందుకు భారత్‌లో మౌలిక సదుపాయాలు లేవని చెప్పారు.

'నేను భారతదేశంలో కనీసం 40

తరువాయి 2లో..

### రథం దగ్ధం ఘటనతో పాటు సీఆర్‌డీఏ,

## ఫైబర్ గ్రిడ్‌లపై సీబీఐ దర్యాప్తు జరపాలి

**లోక్‌సభ పక్ష నేత మిథున్‌రెడ్డి**



న్యూఢిల్లీ: అంతర్వేది రథం దగ్ధం ఘటనలో పాటు సీఆర్‌డీఏ, ఫైబర్ గ్రిడ్‌లపై వెంటనే సీబీఐ దర్యాప్తు జరపాలని కేంద్రాన్ని కోరనున్నట్లు లోక్‌సభ పక్ష నేత మిథున్‌రెడ్డి తెలిపారు. దిశా బిల్లు, కౌన్సిల్ రద్దు బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని పార్లమెంట్ సమావేశాల్లో కోరుతామని ఆయన చెప్పారు. ఎంపీ రఘురామకృష్ణంరాజుకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్తి గౌరవం ఇచ్చిందని, అయితే ఆయన ప్రతిపక్షాల ఎజెండా ప్రకారం నడుచుకుంటు న్నారని, ఆయనపై త్వరితగతిన అనర్హత వేటు వేయాలని స్పీకర్‌ను కోరినట్లు చెప్పారు. పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై సీఎం వైయస్ జగన్‌మోహన్ రెడ్డి పార్టీ ఎంపీలకు దిశానిర్దేశం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మిథున్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. సీఎంతో జరిగిన సమావేశంలో ప్రత్యేక హెూదా గురించి మాట్లాడాలని సూచించారు. పోలవరం ప్రాజెక్టు బకాయిలు కేంద్రం నుంచి వచ్చేలా చూడమని చెప్పారు. నిర్వాసితులకు నష్టపరిహారం కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చేలా ఒత్తిడి చేయమని కోరారు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత పోలవరం ప్రాజెక్టును

తరువాయి 2లో..

## బాబు మతవిద్వేషాలు రెచ్చగొడుతున్నారు

**నగరి ఎమ్మెల్యే ఆర్కే రోజా**



తిరుపతి: అంతర్వేది ఘటనలో నిజాలు నిగ్గు తేలాలి అని నగరి ఎమ్మెల్యే ఆర్కే రోజా డిమాండ్ చేశారు. అందుకే దీనిపై సీబీఐ విచారణకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారని తెలిపారు. చంద్రబాబులా పిరికిపంద రాజకీయాలు సీఎం జగన్‌కు తెలియవని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ.. 'చంద్రబాబు గతంలో రాష్ట్రానికి సీబీఐ అవసరం లేదన్నారు. టీడీపీ పాలనలో 40 ఆలయాలను కూల్చివేశారు. గోదావరి పుష్కరాల్లో చంద్రబాబు 29 మందిని పొట్టన

తరువాయి 2లో..

## ఎంపీలు రెడ్డప్ప, మాధవి లకు కరోనా పాజిటివ్



చిత్తూరు : చిత్తూరు వైఎస్సార్‌సీపీ ఎంపీ రెడ్డప్ప కరోనా వైరస్ బారినపడ్డారు. పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనేందుకు ఢిల్లీ వచ్చిన ఎంపీకి పార్లమెంట్ సచివాలయంలో నిర్వహించిన పరీక్షల్లో కరోనా పాజిటివ్‌గా తేలింది. ఎటువంటి లక్షణాలు లేకుండానే కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. దీంతో ఐసోలేషన్‌లో ఉండాలని అధికారులు సూచించారు. అరకు ఎంపీ మాధవికి కూడా కరోనా సోకింది. గత రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతున్న ఎంపీ.. పార్లమెంటు సమావేశాల్లో పాల్గొనేందుకు ఢిల్లీ వచ్చారు. అక్కడ నిర్వహించిన పరీక్షల్లో కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో రెండు వారాల పాటు ఢిల్లీలోనే చికిత్స తీసుకోనున్నారు.

కాకినాడ ఎంపీ వంగ

తరువాయి 2లో..

## ఫిబ్రవరికల్లా రథం నిర్మాణం పూర్తి



**రథంతో పాటు రథశాల మరమ్మతుకు రూ.95 లక్షలు**

**: వెలంపల్లి శ్రీనివాసరావు**

విజయవాడ : వచ్చే ఫిబ్రవరిలో అంతర్వేది లక్ష్మీనరసింహ స్వామి వారి కల్యాణోత్సవాలు జరుగుతాయి. అప్పటిలోగా అందరి అభిప్రాయాల మేరకు.. ఆకృతిలో ఎటువంటి మార్పులు లేకుండా రథాన్ని సిద్ధం చేయాలని అధికారులను అదేశించిన్నట్లు దేవదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం బ్రాహ్మణ వీధి దేవదాయ శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆ శాఖ కమిషనర్ పి.అర్జునరావుతో మంత్రి వెలంపల్లి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన

తరువాయి 2లో..

### గ్రామ/వార్డు సచివాలయాల పరీక్ష ఏర్పాట్లలో


# నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు

**ముందుగానే పరీక్షా మెటీరియల్ పరీక్ష కేంద్రాలకు చేరిపోవాలి : జిల్లా కలెక్టర్ వి. వినయ్‌చంద్**



విశాఖపట్నం : గ్రామ/వార్డు సచివాలయాల పరీక్ష ఏర్పాట్లలో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టరు వి. వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. గ్రామ/వార్డు సచివాలయాల పరీక్షలు ఈ నెల 20 తేదీ నుండి 26 వ తేదీ వరకు జరుగనున్న పరీక్షలకు సంబంధించి పరీక్ష మెటీరియల్స్ స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలోని స్ట్రాంగ్ రూంలలో భద్రత పరచిన రూంలను ఆయన సోమవారం అధికారులతో సందర్శించారు. స్ట్రాంగ్ రూమ్ లన్నింటిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ముందుగానే అన్నింటినీ ప్రిపేర్ చేసుకోవాలని జిల్లా పరిషత్ సిఇఓ ను ఆదేశించారు. స్టేషనరీ, పరీక్ష మెటీరియల్ ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరాలని డిఆర్డిఎ ప్రాజెక్టు అధికారి విశ్వేశ్వరరావును ఆదేశించారు. సిబ్బంది అవసరమైతే తెలియజేయాలన్నారు. యువకులైన సీనియర్ అసిస్టెంట్ కేడర్ గల సిబ్బందినే నియమించుకోవాలన్నారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం స్టేడియం లోపల, బయట ఉండాలన్నారు. శానిటరీ, తాగునీరు, విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల ఇన్ చార్జ్ లకు పరీక్ష మెటీరియల్ పంపిణీ చేసినపుడు రశీదు తీసుకోవాలని ఆదేశించారు. స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంకు మెటీరియల్ కు వచ్చే వాహనాల ట్రాఫిక్ లేకుండా చూడాలని యుసిడి పిడి శ్రీనివాసరావు ను ఆదేశించారు. డ్రైవర్లను ముందుగానే పరిశీలించుకోవాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. బయట సైనేజస్ బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. స్టేషనరీకి ఒక రూం ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఏర్పాట్లలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. పోలీసు బందోబస్తు ఏర్పాటుకు పోలీసు అధికారులతో మాట్లాడాలని డిఆర్డిఏ పిడిని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి కమిషనర్ జి. సృజన, జిల్లా జాయింట్ కలెక్టర్ - 2 పి. అరుణ్ బాబు, డిఆర్ఓ ఎ. ప్రసాద్, డిఆర్డిఏ పిడి విశ్వేశ్వరరావు, జడ్పీ సీఈవో నాగార్జున సాగర్, అనకాపల్లి ఆర్డీవో సీతారామారావు, జివిఎంసి అధికారులు, రవాణా శాఖ అధికారులు, ఆర్టీసి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# స్పందనకు 133 వినతులు




శ్రీకాకుళం : స్పందన కార్యక్రమానికి 133 వినతులు వచ్చాయి. కోవిడ్ దృష్ట్యా ప్రతీ సోమవారం నిర్వహించాల్సిన డయల్ యువర్ కలెక్టర్ మరియు స్పందన కార్యక్రమాలకు బదులుగా ఫోన్ ద్వారా తమ వినతులను తెలియజేసే స్పందన కార్యక్రమం జిల్లా కలెక్టర్ జె.నివాస్ ఏర్పాటుచేసిన సంగతి విదితమే. అందులో భాగంగా సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని స్పందన విభాగంలో స్పందన కార్యక్రమాన్ని జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి నిర్వహించారు. వాటి వివరాలు ఇలా..

కొత్తూరు మండలం కలిగాం నుండి బి.అచ్యుతరావు ఫోన్ చేసి మాట్లాడుతూ తమకు చెందిన భూమి వివరాలు తహశీల్ధార్ కార్యాలయంలో సక్రమంగానే ఉన్నాయని, కాని గ్రామ సచివాలంయలో తమకు ఎక్కువ భూమి ఉన్నట్లుగా నమోదుకావడంతో తమకు ఎటువంటి ప్రభుత్వ పథకాలు అమలుకావడం లేదని, కావున దానిని సరిచేసి ప్రభుత్వ పథకాలు మంజూరయ్యేలా చూడాలని కోరారు. గార మండలం శ్రీకూర్మం నుండి సింహాద్రి నాగమణి మాట్లాడుతూ వై.యస్.ఆర్.చేయూత పథకానికి తను దరఖాస్తు చేసుకున్నానని, అయితే తన వయస్సుకు బదులుగా తన కుమారుని వయస్సు నమోదుకావడంతో తనకు చేయూత పథకం మంజూరుకాలేదని, ప్రస్తుతం తన వయస్సు 47 సం.లు అని, కావున తాను అర్హురాలు అయినందున చేయూత పథకాన్ని మంజూరు చేయాలని కోరారు. కవిటి మండలం పెద్ద కర్రివానిపాలెం నుండి డి.శ్యామ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలోని సిమెంటు రహదారిపై వర్షాకాలంలో నీరు నిల్వ ఉండటంతో పాటు మురుగునీరు కూడా రోడ్డుపైకి రావడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, కావున ఆ రోడ్డుపై కల్వర్టును ఏర్పాటుచేయాలని కోరారు. భామిని మండలం సొలికిరి నుండి గొర్లె పకీరు మాట్లాడుతూ పంచాయతీ ఆఫీసు స్వీపరుగా గత జూన్ మాసం నుండి పని చేస్తున్నానని, అయితే ఇంతవరకు తనకు జీతభత్యములు మంజూరు చేయలేదని ఫిర్యాదు చేశారు. సరుబుజ్జిలి మండలం మర్రిపాడు నుండి కందుల ధర్మారావు మాట్లాడుతూ తన అమ్మమ్మ అయిన సైరిగాపు వెంకటమ్మకు వితంతు పింఛను కోసం దరఖాస్తు చేసి రెండు మాసాలు అయినప్పటికీ ఇంతవరకు మంజూరుచేయలేదని ఫిర్యాదు చేశారు. ఎచ్చెర్ల మండలం బలిజిపేట నుండి గుండు నాగరాజు మాట్లాడుతూ తాను వెన్నుముక ఆపరేషన్ చేయించుకున్నానని, తనకు ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద రూ.35 వేలు మంజూరైనప్పటికీ ఇంతవరకు చెల్లింపులు చేయలేదని ఫిర్యాదు చేశారు. జలుమూరు మండలం యలమంచిలి నుండి వాన హేమరాజు మాట్లాడుతూ తాను గోశాల నిర్మాణం కోసం దరఖాస్తు చేయడమే కాకుండా అందుకు అవసరమైన డిమాండ్ డ్రాఫ్టు ను కూడా చెల్లించడం జరిగిందని, అయితే ఇంతవరకు గోశాల మంజూరుచేయలేదని ఫిర్యాదు చేశారు. నరసన్నపేట మండలం యరబాడు నుండి వై.అప్పలనాయుడు మాట్లాడుతూ వికలాంగులు బ్యాక్ లాగ్ పోస్టుల కోసం గత ఫిబ్రవరి మాసంలో దరఖాస్తు చేసామని, కాని ఇంతవరకు రిక్రూట్ మెంట్ చేయలేదని ఫిర్యాదు చేసారు. పోలాకి నుండి మహ్మద్ సుభాని మాట్లాడుతూ తన కుమారుడు మహ్మద్ అజీజ్ కు ఈదులవలసలోని ఏ.పి.మోడల్ స్కూల్ నందు యం.పి.సి సీటు కోసం దరఖాస్తు చేసామని, కాని బి.సి-ఇలో తమకు కేటాయించాల్సిన సీటును బి.సి-ఎ అభ్యర్ధికి కేటాయించారని, కావున దీనిపై తగు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. సంతబొమ్మాళి అన్నపూర్ణ నగర్ నుండి జివ్వల మోహనరావు ఫోన్ చేస్తూ తన మనవడు, కుమారునికి వేర్వేరుగా రేషన్ కార్డులు మంజూరుచేయాలని దరఖాస్తు చేసామని, అయితే ఇంతవరకు మంజూరుచేయలేదని ఫిర్యాదు చేశారు. కోటబొమ్మాళి మండలం మర్రిపాడు నుండి కింజరాపు స్వాతి మాట్లాడుతూ తాను అర్హురాలు అయినప్పటికీ జగనన్న అమ్మఒడి పథకాన్ని తనకు మంజూరుచేయలేదని, ఇప్పటికైనా న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. పొందూరు నుండి యం.పార్వతి మాట్లాడుతూ తనకు 2018లో చేనేత కార్మికుల కోటాలో పి.ఎం.ఏ.వై క్రింద గృహం మంజూరైందని, దాన్ని నిర్మించి నప్పటికీ ఇంతవరకు ఎటువంటి బిల్లులు మంజూరుచేయలేదని ఫిర్యాదు చేశారు. పలాస 3వ వార్డు నుండి కె.నీలకంఠేశ్వరరావు మాట్లాడుతూ తమ వీధిలో మురుగునీటి సమస్య ఎక్కువగా ఉందని, దాంతో పాటు పారిశుద్ధ్యం కరువైందని, ఇప్పటికైనా పురపాలక సంఘ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

సంతకవిటి మండలం సిరిపురం నుండి బి.రాజు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా రెల్లి గెడ్డ దెబ్బతిందని, దాంతో ప్రయాణం చేసేందుకు గ్రామస్తులకు ఇబ్బంది అవుతుందని, కావున వీలైనంత త్వరగా తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. పాతపట్నం మండలం బూరగాం నుండి తిరుపతి ఫోన్ చేసి మాట్లాడుతూ డి.యస్సీ మేథ్స్ (ఒడిస్సా మీడియం) దివ్యాంగుల కోటాలో పోస్టు ఒకటి ఖాళీగా ఉందని, కాని అందుకు సరియైన అభ్యర్ధులు లేనందున ఎఫ్.ఆర్.22 ప్రకారం ఆర్థో పి.హెచ్ వారికి మంజూరుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ హెచ్.సెక్షన్ విభాగం పర్యవేక్షకులు అప్పారావు, స్పందన విభాగం భాస్కర రావు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ లో వ్యాపారులకు మాస్కులు పంపిణీ



ములగాడ: గాజువాక డిపో సమీపంలోనున్న మార్కెట్ లోని వ్యాపారులకు 59వవార్డ్ బీజేపి, జనసేన పార్టీ బలపర్చిన ఉమ్మడి కార్పొరేటర్ అభ్యర్థి పొలిమేర హరిత చేతులమీదుగా మస్కులను పంపిణీ చేశారు. భారతమాత ముద్దుబిడ్డ భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 14 నుండి 20 తారీకు వరకు నిర్వహిస్తున్న సేవా సప్త వారోత్సవాలలో భాగంగా బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొలిమేర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా పొలిమేర హరిత మాట్లాడుతూ బీజేపీ పాలనలో దేశ ప్రజలు సుఖంగా ఉన్నారని అందుకు గల కారణం భారత ప్రధాని నరేంద్రమోదీ అనుసరిస్తున్న ప్రజారంజిక విధానాలే అని ఆనందం వ్యక్తం చేశారు. దేశ సంక్షేమం, అభివృద్ధి బీజేపి తోనే సాధ్యం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత మోర్చా ఉపాధ్యక్షులు కొక్కిలిగడ్డ విజయబాబు 59 వ వార్డు బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి పొలిమేర హరిత, బిజెపి నగర కార్యవర్గ సభ్యులు కౌలూరు గురుమూర్తి, బిజెపి డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు జి సతీష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## సేవ సప్తాహ కార్యక్రమం నిర్వహించిన బీజేపీ నేతలు



మధురవాడ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టిన రోజు పురస్కరించుకొని బీజేపీ నేతలు సేవ సప్తాహ అనే కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు, ఈ సందర్భంగా సోమవారం 7 వ వార్డ్ పరిధి మిథిలాపూరి వుడా కాలనీలో సేవ సప్తాహ వార్డ్ ఇన్చార్జి శివాజీ రాజా బహదూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ డాక్టర్ కంభంపాటి హరిబాబు ఎమ్మెల్సీ మాధవ్ హాజరై వార్డులోని వీధి వ్యాపారస్తులకు సేవ సప్తాహ కార్డులు, శానిటైజర్ మరియు మాస్కులు పంపిణీ చేసారు అనంతరం హరిబాబు మాట్లాడుతూ ప్రధాని మోడీ జన్మదినోత్సవ వారోత్సవాలను సేవ సప్తాహ పేరుతో వారం రోజులపాటు వివిధ రకాల సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు అందులో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కరోనా వైరస్ పై వ్యాపారస్తులకు అవగాహన కల్పిస్తూ శానిటైజెర్లు, మాస్కులకు పంపిణి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మేడపాటి రవీందర్ రెడ్డి, ఏడవ అధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాస రావు, నగర బిజెపి నాయకులు తాతపూడి ప్రదీప్ కుమార్, ఎన్ వి ఎస్ దిలీప్ వర్మ, భాస్కరరావు, కొండల రావు, ఎండ అప్పారావు, రజియా, వీధి వ్యాపారస్తుల సంఘం ప్రెసిడెంట్ పోతన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండకడతాం

### - ఆర్థిక వ్యవస్థ పతనం మోడీ చలవే - సీపీఐ నేత ఏ.జె.స్టాలిన్




గాజువాక: భారతదేశంలో ఎప్పుడు లేని విధంగా ఆర్థిక వ్యవస్థ పతనం అయిందని, అన్ని రంగాల్లో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని సీ.పీ.ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.జె.స్టాలిన్ ఆరోపించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీ.పీ.ఐ) జాతీయ సమితి పిలుపుమేరకు పెదగంట్యాడ కూడలిలో సోమవారం సీ.పీ.ఐ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించబడింది. తొలుత సీ.పీ.ఐ శ్రేణులు భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ధర్నా నుద్దేశించి సీ.పీ.ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.జె.స్టాలిన్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ తీసుకున్న ప్రజా వ్యతిరేక విధానాల ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుంటుపడిందని, నిరుద్యోగం పేదరికం నానాటికి పెరిగిపోతున్నాయని ఆయన విమర్శించారు .ఎంతోమంది పేదలు మధ్య తరగతి ప్రజలు ఉపాధి కోల్పోయి దయనీయమైన స్థితి లో ఉన్నారని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదాన్ని తెచ్చే విధంగా మోడీ చర్యలు ఉన్నాయన్నారు కరోనా విపత్కర పరిస్థితిని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తనకు అనుకూలంగా మలుచుకుని రాజకీయాలు చేస్తున్నాయని అన్నారు. 20 లక్షల కోట్ల రూపాయల ఆత్మ నిర్భర్ ప్యాకేజీ వల్ల సామాన్య మధ్య తరగతి వర్గాలకు ఏమాత్రం ప్రయోజనం లేదని ఆయన అన్నారు దేశంలో మత ప్రాంతీయ విద్వేషం విద్వేషాలను రచ్చ కొడుతున్నారని అని అన్నారు. మతం పేరుతో ప్రభుత్వాలను ఏర్పాటు చేయాలని చూస్తున్నారని అని తెలియజేశారు. దళితులపై దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయని వీటిపై పోరాటం చేస్తున్న నాయకులను దేశద్రోహ కేసుల మీద బుక్ చేయడం అన్యాయమన్నారు. తెలంగాణలో సీ.పీ.ఐ రాష్ట్ర కార్యాలయంపై మతోన్మాదులు దాడి చేయడాన్ని అందరూ ఖండించాలని ఇలాంటి దాడులను సిపిఐ చూస్తూ ఊరుకోదని ఆయన అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న దృష్ట్యా ఈ రాష్టానికి సరైన హామీ ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక హెూదా ఇది ఆంధ్రుల హక్కు అని దీనిపై వెంటనే పార్లమెంటులో మోడీ ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సీ.పీ.ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సత్యనారాయణ, బి.వెంకట్రావు, నాయకులు, టి.సాంబ మూర్తి, పల్లేటి పోలయ్య, ఎరిపిల్లి నందన్న, పి.దుర్గారావు, అప్పారి విష్ణు మూర్తి, కర్రి వెంకటేశ్వరరావు, రామారావు, ఎల్లేటి దేముడు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

### రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్ట్ల సాధనపై

# ఎంపీలకు సీఎం దిశానిర్దేశం

సంఘం ప్రకారం 2015-2020 మధ్య అయిదేళ్లకు సంబంధించి రూ.3635.80 కోట్లు పట్టణ స్థానిక సంస్థల (యూఎల్బీ)కు కేటాయించగా, వాటిలో ఇంకా రూ.582 కోట్లు నికరంగా రావాల్సి ఉంది. వాటి కోసం ఇప్పటికే కేంద్ర మంత్రికి లేఖ రాసినప్పటికీ స్పందన లేకపోవడంతో, ఈ సమావేశాల్లో ఆ అంశాన్ని ప్రస్తావించాలని వైయస్సార్సీపీ ఎంపీలు నిర్ణయించారు.

**13 టీచింగ్ ఆస్పత్రులు:**

రాష్ట్రంలో కొత్తగా 13 జిల్లాలు ఏర్పాటు చేస్తున్నందు వల్ల, 13 టీచింగ్ ఆస్పత్రులకు అనుమతి ఇచ్చేలా సమావేశాల్లో కేంద్రాన్ని కోరాలని కూడా పార్టీ నిర్ణయించింది.

**సీటీయూ రీలొకేట్:**

రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం (సీటీయూ)ను గిరిజనేతర ప్రాంతమైన విజయనగరం జిల్లా రెల్లిలో ప్రతిపాదించారని, అయితే అది గిరిజనేతర ప్రాంతం కావడం వల్ల, దాన్ని మార్చాలని వైయస్సార్సీపీ కోరుతోంది. ఆ మేరకు అదే జిల్లాలోని సాలూరులో సీటీయూ ఏర్పాటయ్యేలా రీలొకేట్ చేయాలని కేంద్రాన్ని కోరాలని పార్టీ ఎంపీలు నిర్ణయించారు.

**మండలి రద్దు ప్రక్రియ:**

శాసనమండలి రద్దుకు సంబంధించి ఈ ఏడాది జనవరి 27న శాసనసభ తీర్మానం చేసి పంపినప్పటికీ, ఇప్పటి వరకు దాన్ని కేంద్రం పట్టించుకోలేదు కాబట్టి, కేంద్ర హెూం శాఖ వద్ద ఈ అంశాన్ని ప్రస్తావించాలని సీఎం శ్రీ వైయస్ జగన్, పార్టీ ఎంపీలను ఆదేశించారు.

**ఏడు జిల్లాలు చేర్చాలి:**

రాష్ట్రంలో కూడా రివర్స్ మైగ్రేషన్ (ఉపాధి కోల్పోయి సొంత ఊళ్ల బాట పట్టిన వలస కూలీలు) ఎక్కువగా ఉంది కాబట్టి గరీబ్ కళ్యాణ్ రోజ్గార్ అభియాన్లో ఏడు జిల్లాలు.. విశాఖపట్నం, విజయనగరం, ప్రకాశం, శ్రీకాకుళం, అనంతపురం, కర్నూలు, చిత్తూరు జిల్లాలను చేర్చేలా కేంద్రాన్ని కోరాలని వైయస్సార్సీపీ ఎంపీలు నిర్ణయించారు.

**వేర్వేరుగా ఎస్సీ, ఎస్టీ కమిషన్లు:**

వేర్వేరుగా ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు సంబంధించిన బిల్లును గత ఏడాది డిసెంబరు 17న శాసనసభ ఆమోదించగా, ఈ ఏడాది ఫిబ్రవరి 24న కేంద్రం ఆమోదం కోసం పంపారు. నెలలు గడిచినా అది కూడా కేంద్ర హెూం శాఖ వద్ద పెండింగ్లో ఉంది. దీంతో ఈ అంశాన్ని కూడా సమావేశాల సందర్భంగా ప్రస్తావించాలని సీఎం శ్రీ వైయస్ జగన్, పార్టీ ఎంపీలను ఆదేశించారు.

**ల్యాండ్ టైటలింగ్ యాక్ట్:**

రాష్ట్రంలో భూముల రీసర్వేకు సంబంధించిన ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ను కూడా శాసనసభలో గత ఏడాది అంటే, 2019లో ఆమోదించారు. కేంద్రం అనుమతి కోరుతూ ఈ ఏడాది జూలై 29న ఆ బిల్లును పంపగా, ఇప్పటికీ పెండింగ్లో ఉండి పోయింది. భూముల రీసర్వే ఒక మహత్తర కార్యక్రమం అన్న ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్, ఈ అంశంపైనా పార్టీ ఎంపీలు దృష్టి పెట్టి, కేంద్రం వెంటనే ఆ బిల్లు ఆమోదించేలా చూడాలని నిర్దేశించారు

### రథం దగ్ధం ఘటనలో పాటు సీఆర్డీఏ,

## ఫైబర్ గ్రిడ్లపై సీబీఐ దర్యాప్తు జరపాలి

వేగవంతం చేశామన్నారు. ఈ అంశంపై త్వరలోనే కేంద్ర మంత్రులను కలుస్తామని చెప్పారు. జీఎస్టీ పెండింగ్ బకాయిలను రాష్టానికి వచ్చేలా అధికారులతో కలుస్తామని, గరీబ్ కళ్యాణ్ కింద రాష్ట్రానికి నిధులు వచ్చేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సీఎం వైయస్ జగన్ సూచించినట్లు తెలిపారు.

**మెడికల్ కాలేజీల ఏర్పాటుకు కేంద్రం మద్దతు కోరుతాం..**

'జనాభా ప్రాతిపదికన ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో ఓ మెడికల్ కాలేజ్ పెట్టేలా సీఎం నిర్ణయం తీసుకున్నారు. మెడికల్ కాలేజీల ఏర్పాటుకు కేంద్రం మద్దతు కోరారు. సాలూరులో గిరిజన విశ్వవిద్యాలయం ఉంటే గిరిజనులకు లాభం ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వంపై లేనిపోని నిందలు వేస్తున్నారు. అంతర్వేది టనపై నిజాలు నిగ్గు తేలాలి. మతకలహాలు రెచ్చగొట్టే ప్రయత్నిస్తున్నారు. దీనిపై సీబీఐ దర్యాప్తు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. దోషులను శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామని మిథున్ రెడ్డి చెప్పారు.

## అందరికీ టీకా అందాలంటే నాలుగేళ్లు పడుతుంది

కోట్ల మందికి టీకా వేయాలనే ప్రణాళికను ఇప్పటిదాకా చూడలేదు. అంటే వ్యాక్సిన్ వచ్చినా దాన్ని వెంటనే అందరూ పొందలేరు.' అని పూనావాలా వెల్లడించారు. కాగా, పూనావాలా చేసిన ఈ వ్యాఖ్యలతో అక్టోబర్ కల్లా టీకా వస్తుందని ఊదరగొడుతున్న రాజకీయ నాయకుల మాటలు నీటిమూటలేనని తేలిపోతున్నది. అలాగే, వ్యాక్సిన్ను పొందేందుకు యూఎస్ఏ, యురోపియన్ యూనియన్ దేశాలు వివిధ కంపెనీలతో ముందస్తు ఒప్పందాలు చేసుకుంటుండడంతో మనకు టీకా దొరకదనే మాట నిజమవుతుందని అనిపిస్తోంది. ఇదిలా ఉండగా, ఎస్ఐఐ ఒక బిలియన్ మోతాదు టీకా ఉత్పత్తికి ఆస్ట్రాజెనెకాతో సహా ఐదు గ్లోబల్ ఫార్మా కంపెనీలతో భాగస్వామ్యం కలిగి ఉంది. దీంతోపాటు స్పుత్నిక్ వీ వ్యాక్సిన్ తయారీకి రష్యాకు చెందిన గమలేయ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్తో ఒప్పందంలో ఉంది. ఇది ఉత్పత్తి చేసే సగం టీకాలను భారత్ కోసం కేటాయిస్తానని ప్రతిజ్ఞ చేసింది.

## ఫిబ్రవరికల్లా రథం నిర్మాణం పూర్తి

మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయం కొత్త రథం నిర్మాణానికి ఆకృతి సిద్ధమైందన్నారు. రథం నిర్మాణంపై చర్చించి ఆకృతిని తయారు చేయించామన్నారు. కొత్త రథాన్ని శిఖరంతో కలిపి 41 అడుగుల ఎత్తు వచ్చేలా ఆకృతి రూపొందించామన్నారు. ఆరు చక్రాలతో కూడిన రథం మొత్తాన్ని ఏడు అంతస్తులుగా రూపొందిస్తున్నమని వెలంపల్లి తెలిపారు. కొత్త రథం నిర్మాణంతో పాటు.. రథశాల మరమ్మతుల నిమిత్తం 95 లక్షల రూపాయలు ఖర్చవుతుందన్నారు. ఈ మేరకు దేవదాయశాఖ ఆధ్వర్యంలో ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందన్నారు మంత్రి వెలంపల్లి. సమావేశంలో దేవదాయ శాఖ కమిషనర్ పి.అర్జునరావు, ఎస్ఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఎంపీలు రెడ్డప్ప, మాధవిలకు పాజిటివ్ కరోనా పాజిటివ్

గీతా సైతం ఇదివరకే వైరస్ బారినపడిన విషయం తెలిసిందే. గత శనివారం ఆమెకు నిర్వహించిన పరీక్షల్లో కరోనా పాజిటివ్గా తేలింది. కాగా దేశంలో కరోనా వైరస్ విజృంభణ కారణంగానే ప్రత్యేక పరిస్థితుల నడుమ పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయి. మరోవైపు దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకు 24 మంది ఎంపీలకు, 8 మంది కేంద్రమంత్రులకు కరోనా పాజిటవ్గా తేలింది. ఇక స్వల్ప లక్షణాలు ఉన్నా.. సభలోకి అనుమతి లేదని స్పీకర్ ఇదివరకే ప్రకటించారు.

## బాబు మతవిద్వేషాలు రెచ్చగొడుతున్నారు

పెట్టుకున్నారు. బాబు హయాంలో దుర్గగుడి, శ్రీకాళహస్తి ఆలయాల్లో క్షుద్రపూజలు జరిగాయి. చంద్రబాబు పాలనలో తిరుమలలో వేయి కాళ్ల మండపం కూల్చేశారు. కానీ ఎన్నడూ చంద్రబాబు సీబీఐ విచారణ కోరలేదు. మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు చంద్రబాబు కుట్ర పన్నారు' అంటూ రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్ కు శుభాకాంక్షలు

భీమునిపట్నం: ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పి.వి.ఎన్. మాధవ్ కు ఆ పార్టీ గౌరవిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వడం పై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు భీమిలి జోన్ 3 వ వార్డు బీజేపీ అధ్యక్షులు లయన్.డాక్టర్. సత్తరవు వాయునందనరావు మరియు కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో సత్తరవు వాయు నందనరావు మాట్లాడుతూ...

పి.వి.ఎన్ మాధవ్ పార్టీ కి కట్టుబడి ఉంటారనీ, ఆయనకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వడం వలన చాలా సంతోషంగా ఉందని అన్నారు.

భవిష్యత్తు లో మాధవ్ మరిన్ని ఉన్నత పదవులు పొందాలనీ ఆకాంకిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు.

## డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహించిన

### జాయింట్ డైరెక్టర్ (అమృత్) విజయభారతి



విశాఖపట్నం : జివియంసి ప్రధాన కార్యా లయం సమావేశపు మందిరం నుండి డయల్ యువర్ కమిషనర్ ప్రోగ్రామును జాయింట్ డైరెక్టర్ (అమృత్) విజయ భారతి, టోల్ ఫ్రీ నం. 1800-4250-0009 ద్వారా ఉదయం 10.00 గం. నుండి నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఫోన్ ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. స్వీకరించిన విజ్ఞప్తులను స్వయంగా పరిష్కరించి తగు నివేదిక వెంటనే సమర్పించు నిమిత్తం ఆయా విభాగాల అధికారులను/జోనల్ కమిష నర్లకు పంపించారు. ఇందులో 1వ జోనుకు సంబందించి 03, 2వ జోనుకు సంబం ధించి 03, 3వ జోనుకు సంబం ధించి 03, 4వ జోనుకు సంబం ధించి 02, 5వ జోనుకు సంబంధించి 03, 6వ జోనుకు సంబంధించి 03, పి.డి.(యు.సి.డి) సంబం 01, మొత్తము 18 ఫిర్యాదులు ఫోను ద్వారా స్వీకరించారు.

ఈ ఫిర్యాదులను పరిశీలించిన కమి షనర్ డా. జి.సృజన ప్రధాన కార్యాలయ విభా గపు ఉన్నతాధికారుల తోను, జోనల్ కమిషనర్ల తోను మాట్లా డుతూ డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులు 03 రోజులలో పరిష్కరిం చేందుకు గాను తగు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

## పోర్ట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హిందీ భాషా దినోత్సవాలు



విశాఖపట్నం : హిందీ భాషా దినోత్సవ వేడుకలను విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ లో సోమవారం నిర్వహించారు. కోవిడ్ ను దృష్టిలో పెట్టుకొని నిబంధనల ప్రకారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ కె రామమోహనరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హిందీ భాషా దినోత్సవం సందర్భంగా పోర్ట్ లోని అధికారులకు, ఉద్యోగులకు హిందీ వ్యాసరచన, హిందీ సూక్తులు పోటీలు నిర్వహిం చారు. విజేతలకు పోర్ట్ చైర్మన్ రామమోహనరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పోర్ట్ హిందీ అధికారిణి సూర్య కళ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సీవీఓ ప్రదీప్ కుమార్, విభాగాధిపతులు, ఉద్యోగులు పరిమిత సంఖ్యలో కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పాల్గొన్నారు.

### 29వవార్డులో వైఎస్ఆర్ ఆసరాపై

## మహిళా సంఘాల హర్షం



విశాఖపట్నం : డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి తనయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సోమవారం ఆంధ్రప్రదేశ్ డ్వాక్రా సంఘాల మహిళలకు ఋణమాఫీ చేయుటలో భాగముగా వైఎస్ఆర్ ఆసరా సంకల్పించినారు. ఇందులకు గాను మా 29వ వార్డ్ కు చెందిన డ్వాక్రా సంఘాల సభ్యులు యావన్మంది సంయుక్తముగా ముక్త ఖంఠము తో హర్షం వెలిబుచ్చినారు. పిదప వైయస్. జగన్మోహన్ రెడ్డి చిత్రపటంనకు పాలభిషేకం గావించినారు. పై కార్యక్రమంలో వార్డులో మొత్తం 6 సచివాలయల సిబ్బంది, వాలంటరీస్, యుసిడిసిఓ నాగమణి, రత్నం ఆర్పీలు, ఎస్ఎల్ఎఫ్‌లు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా జోన్ 3 కమిషనర్ సన్యాసినాయుడు పాల్గొన్నారు. 29వ వార్డ్ కార్పొరేటర్ వురికిటి నారా యణరావు కార్యక్రమమును ఉద్దేశించి మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమము విజయవంతంనకు శ్రమించిన 29వ వార్డు పరిధిలో ఉన్న 6 సచివాలయం సిబ్బందికి, వార్డు వాలంటీర్లకు, యుసిడిసిఓ నాగమణికి, సీఓ రత్నంకి, ఆర్పీలకు మరియు ఎస్ఎల్ఎఫ్‌లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు కండిపల్లి సతీష్ కుమార్, చొల్లంగి శేఖర్, పల్లా రాధాలక్ష్మి, సారిపల్లి వెంకు, బొండడ వెంకట్రావు, అరుగుల రాజు, ఒమ్మి కిషోర్, ముప్పర్తి శేఖర్, ఎస్.మూర్తి, బుల్లెట్ రవి, మరియు కార్యకర్తలు వార్డు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా మానవహక్కుల కమిటీ కౌన్సిల్ ఉపాధ్యక్షులు సూర్య శ్రీనివాస్



భీమునిపట్నం : జిల్లా మానవహక్కుల కమిటీ కౌన్సిల్ ఉపాధ్యక్షులుగా నన్ను నియ మించడం ఆనందంగా ఉందని ఎం. సూర్య శ్రీనివాస్ అన్నారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ విశాఖ జిల్లా మానవహక్కుల కౌన్సిల్ కార్యదర్శి మంత్రి శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారనీ తెలిపారు. ఇందులో ఉపాధ్యక్షులు పదవి తనకు ఇచ్చినం దుకు సంతోషంగా ఉందని చెప్పారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టె, పళ్ళు పంపిణీ



భీమునిపట్నం : రాష్ట్ర బీజేపీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రధాని నరేంద్ర మోదీ గ పుట్టిన రోజు సందర్భంగా చేపడుతున్న సేవా సప్తహాం లో మొదటి రోజున జీవీఎంసీ మూడవ వార్డు బీజేపీ-జనసేన కార్పొరేటర్ అభ్యర్థి కంటుభుక్త సునీత, బీజేపీ మండలాల కోఆర్డినేటర్ కంటుభుక్త రామానాయుడు, జీవీఎంసీ ఒకటవ వార్డు నాయకులు అయినాడ మాధవ, సంకురుభుక్త దుర్గా ప్రసాద్ ల ఆధ్వర్యంలో భీమిలి లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టె, పండ్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో మూడవ వార్డు బీజేపీ నాయకులు బుగత దత్తాత్రేయ, నల్లి సత్యం, వియ్యపు ఎల్లాజీ, తీగెల ప్రభాకర రావు, డొకర లక్ష్మి, కంటుబోతు రాజు, మద్దిల పద్మారావు, బీజేపీ సభ్యులు బోనుల అనిల్ కుమార్, కొల్లి శ్రీనివాస రావు, కాకర రమేష్ , రామోజీ వెంకటేష్, రిక్కా హేమంత్, అయినవిల్లి సునీల్ కుమార్ లు పాల్గొన్నారు.

## మహా విశాఖ నగరపాలక సంస్థ కార్పోరేషన్ ఎన్నికల్లో విజయం దిశగా..



ములగాడ: జరగబోయే మహా విశాఖ నగరపాలక సంస్థ కార్పోరేషన్ ఎన్నికల్లో విజయం దిశగా అధిష్టానం చర్యలు చెప్పట్టాలని ఏ పి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలజానాథ్ కు విశాఖ జిల్లా సిటీ యూత్ కాంగ్రెస్ జనరల్ కార్యదర్శి మొహ్మద్ అష్రాఫ్ షరీఫ్ విన్నవించారు. నగరానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాకే శైలజానాధ్, ఉపాధ్యక్షులు మార్టిన్ ను నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ నాయకుల , యూత్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుఛ్చాన్నిచి పార్టీ యొక్క కార్యక్రమాలు, జిల్లా యొక్క పరిస్థితులు తెలియజేయడం జరిగిందని షరీఫ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అద్యక్షకురాలు పేడాడ రమణి కుమారి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివకుమార్ నగర ప్రధాన కార్యదర్శి మణికంఠ, ఆంధ్ర యూనివర్సిటీ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి యూనియన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## గాజువాక 65వ వార్డ్ శ్మశాన వాటిక లో స్వచ్ఛభారత్



గాజువాక: నియోజకవర్గం 65వవార్డు శ్మశాన వాటికలో జనసేనపార్టీ, బీజేపీ ఉమ్మడి కార్పొరేటర్ అభ్యర్థి రెయ్యి రత్న ఆధ్వర్యంలో జనసైనుకులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్మశానవాటిక పరిసరప్రాంతంలో ఉన్న చెత్త,పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రపర్చారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ,బీజేపి ఉమ్మడి కార్పొరేటర్ అభ్యర్థి రెయ్యి రత్న మాట్లాడుతూ పరిసర ప్రాంతలన్నింటికి ఒక్కటే అయిన శ్మశాన వాటిక, పాలకులు మారినా నేటికీ ఎటువంటి అభివృద్ధి నోచుకోలెదన్న ఆందోళన వ్యక్తం చేశారు. వార్డ్ జనసైనికులతో కలిసి శ్మశాన వాటికలో ఉన్న శివుడు చుట్టు పేరుకుపోయిన పిచ్చిమొక్కలు అన్నింటిని తొలగించి పరిశుభ్రం చేయించడం జరిగిందని తెలిపారు. జీవీఎంసీ దృష్టి పెట్టాలని, శ్మశాన వాటిక అభివృద్ధికి నిధులు విడుదల చేసి అభివృద్ధి చేయాలని కోరారు. గత వారంలో జోనల్ కమిషనర్ కు వినతి పత్రం కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ శ్రమదానం కార్యక్రమంలో జనసైనికులు మజ్జి వాసు, బద్రి గోవింద్, మహేష్, సాయి,నవీన్, అనిల్, యస్వంత్ దిల్లీప్, జైకుమార్, కార్తీక్, సురేష్, తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## ఎరువులు కొరత తీర్చండి



సంతబొమ్మాళి : మండలంలోని రైతాంగానికి కావాల్సిన ఎరువులను సకాలంలో అందించాలని జనసేన పార్టీ టెక్కలి నియోజకవర్గ నాయకులు కూరాకుల యాదవ్, అట్టాడ శ్రీధర్ లు కోరారు. సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి శ్రీలక్ష్మి ని కలిసి ఈ విష్యం పై వినతిపత్రం అందజేశారు.మండల పరిధిలోని మలగాం, లక్కివలస, లింగుడు, మేఘవరం, మర్రిపాడు తదితర పంచాయతీల్లోని వరి పొలాలకు తగు మోతాదులో నీరందక పంట పూర్తిగా ఎండిపోయిన నేపథ్యంలో మండలంలోని మిగిలివున్న మరికొన్ని పంచాయతీల్లో సింహాభాగం వరి పంటకు సరిపడా ఎరువుల కొరత రాకుండా చూడాలని, పూర్తి స్థాయిలో ఎరువుల పంపిణీ చేపట్టాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాయి సునీల్, పసుపురెడ్డి సోమేశ్, చింతడ దిలీప్, తోట శ్యామ్ పాల్గొన్నారు.

### ప్రధాని మోడీ పుట్టినరోజు పురస్కరించుకొని

## 98వ వార్డు లో బీజేపీ వారోత్సవాలు



సింహాచలం : మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి 70 సంవత్సర పుట్టినరోజు పురస్కరించుకొని 14 నుండి 20వ తేదీ వరకు భీమిలి నియోజకవర్గం 98 వ వార్డు లో బీజేపీ నాయకులు వారోత్సవాలు జరుపుతున్నారు. సందర్భంగా సోమవారం నాడు బంగారు తల్లి వృద్ధాశ్రమం నందు 98 వ వార్డు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పండ్లు పంచే కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా యువ మోర్చా జోనల్ ఇంచార్జ్ పేరి శ్రావణ్ కుమార్ హాజరవగా భారతీయ జనతాపార్టీ 98 వ వార్డ్ సీనియర్ నాయకులు కొడుకుల దశరథ రామ్మూర్తి రాంపండు 98 వ వార్డు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చిట్టిల్ల రామ జోగారావు పండు గారు. 98 వ వార్డు భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి వేమూరి మహేష్ 98 వ వార్డు భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షులు చొప్పా వెంకట్రావు 98 వ వార్డు భారతీయ జనతా యువమోర్చా ఉపాధ్యక్షుడు తాళ్లూరి శరత్ చంద్ర సాయి భారతీయ జనతా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

### ఏపీఎండీసీ ఎండీ మా సమస్యలు

## విన్నవించుకోవడానికి అనుమతివ్వండి



రైల్వేకోడూరు : కడప జిల్లా, ఓబులవారిపల్లె మండలం లోని మంగంపేట గ్రామ పంచాయతీ లోని ఆంధ్ర ప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థచీఫ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి కి భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మంగంపేట గ్రామ సమస్యలు తీర్చాలని మా యొక్క సమస్యలను విన్నవించుకోవడానికి ఏపీఎండీసీ ఎండి హరినారాయణ్ మాకు అపాయింట్మెంట్ ఇవ్వవలసిందిగా వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ యువనేత తల్లెం భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూజులై నెలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏపీఎండీసీ ఎండి హరి నారాయణ మంగంపేట గ్రామ సమస్యలను మాతో చర్చించడం జరిగిందని ఈ కాన్ఫరెన్స్ లో మీ యొక్క సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది. మంగంపేట గ్రామ ప్రజలు ఎంతో వ్యయప్రయాసలకు లోనవుతున్నారని దీర్ఘకాలిక సమస్యగా ఉన్న ఈ గ్రామ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఇందుకుగాను మాకు ఎండి గారితో నేరుగా మాట్లాడడానికి అనుమతి ఇప్పించవలసిందిగా చీఫ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని త్వరలోనే మాకు అనుమతి ఇప్పించి,మా సమస్యలు ను పరిష్కరించే విధంగా సహాయ పడాలని కోరామని భరత్ కుమార్ రెడ్డి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, రమణ, రాముడు, వెంకటేశు, మొక్కట్ల సుబ్బమ్మ, సుమ, బత్తల వెంకట సుబ్బమ్మ, ఇందిరమ్మ, సుబ్బమ్మ, వెంక టమ్మ, నారాయణమ్మ మరియు మంగంపేట గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## మోడీ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు



అచ్యుతాపురం : ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బిజెపి సేవాసప్తాహం కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక బిజెపి కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం స్థానిక పిహెచ్ సి లో సిబ్బందికి పళ్లు, రొట్టెలు పంపిణి చేశారు.

ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు, రాష్ట్ర కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి గొంతిన భక్త సాయిరాం, పార్టీ మండల కన్వీనర్ రాజాన రాజు, జిల్లా మైనార్టీ మోర్చ అధ్యక్షులు షేక్ భాష, బిజెపి నాయకులు హనుమంతురావు, రాజాన రామ్మో హనరావు, కాసుబాబు తదితరులు ఉన్నారు.

## డ్వాక్రా మహిళల ర్యాలీ




ర్యాలీ చేస్తున్న వైసీపీ నాయకులు

కొయ్యూరు : సోమవారం కొయ్యూరు మండలం బాలారం గ్రామంలో జరిగిన వైయస్సార్ ఆసరా పథకంలో భాగంగా డ్వాక్రా సంఘాల మహిళలు ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా కార్యదర్శి జల్లి బాబులు మాట్లాడుతూ మహిళలు ఆర్థికాభివృద్ధి చెందాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకలు బంటు నాగేశ్వరరావు, మామిడి రమణ, గుదే గోవిందా, కె.గణపతి, వెలుగు సిబ్బంది, సిసి నాగమణి, రవికుమార్ పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## సైకిల్ ఏ రకంగా చూసినా మేలైనదే

సైకిల్ ఏ రకంగా చూసినా మేలైనదే. చౌకగా లభిస్తాయి. శరీరదారుఢ్యాన్ని పెంచుతాయి. బాలికలకు, మహిళలకు సాధికారత లభిస్తుంది. ప్రయాణం లో స్వతంత్రత ఉంటుంది. నిర్వహణ ఖర్చు ఉండదు. క్రీడాకారులు ఆసియా గేమ్స్, ఒలింపిక్స్‌లో పాల్గొనడానికి ఉపయోగపడుతుంది.

గ్రామీణ ప్రాంతాల్లో పెరిగిన వారికి సైకిల్‌తో అనుబంధం ఉంటుంది. నేను పెరిగిన ఒడిశాలోని రూర్కెలా అలాంటి అనుభూతిని ఇచ్చేదే. దాదాపు నలభయేండ్ల కిందటి ఆ జ్ఞాపకాలు ఇంకా పచ్చిగానే ఉన్నాయి. వానలో కాళ్లు దిగబడే బురద ప్రాంతాల్లో సైక్లింగ్ నాకిప్పటికీ గుర్తొస్తుంటుంది. సైకిల్‌పై నా తొలి దీర్ఘ ప్రయాణం ఒక పిక్నిక్ కోసం మిత్ర బృందంతో కలిసి 35 కిలోమీటర్లు వెళ్లడం. మా కాలేజీకి కూడా 15 కిలోమీటర్లు సైకిల్‌పై వెళ్ళేవాళ్ళం.

హైదరాబాద్‌లో సెటిలైన తరువాత పరిసరాల్లోని శామీర్‌పేట, ఫాక్స్ సాగర్, తుర్కపల్లి చెరువు, ఘట్‌కేసర్, నర్సాపూర్, లాల్‌గడి మలక్‌పేట తదితర ప్రాంతాల్లో సైకిల్‌పై పర్యటించడం మరిచిపోలేని గొప్ప అనుభూతి. నేను నా ఇంగ్లిష్ కవితల తొలి పుస్తకాన్ని (మూవింగ్ ఆన్..) తెచ్చినప్పుడు మూడునెలలపాటు ఆ ప్రదేశాలన్నింటినీ కలియదిరిగాను. అక్కడి పచ్చదనం మనిషిలోని భావుకుడిని తట్టిలేపేది.

ఈ కొవిడ్ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లో నాకు మళ్ళీ సైక్లింగ్ కోరిక చెలరేగింది. లాల్‌గడి మలక్‌పేట పరిసరాల్లో తిరిగాను. ప్రణాళిక లేని, వేగవంతమైన నగరీకరణ తెచ్చిన దుష్ఫలితాలు నన్ను దిగ్భ్రాంతికి గురిచేశాయి. గ్రామాలు కూడా నగరాల వలెనే గందరగోళంగా మారిపోతున్నాయనిపించింది. సైకిళ్ల వల్ల గ్రామాలకు మళ్ళా పల్లెదనం తేవచ్చా అనే ఆలోచన కూడా కలుగుతున్నది. ఇది బంగారు తెలంగాణ సాధనకు దోహదపడుతుందా అనే ఆలోచన కూడా కలుగుతున్నది.

సైకిల్ ఏ రకంగా చూసినా మేలైనదే. చౌకగా లభిస్తాయి. శరీరదారుఢ్యాన్ని పెంచుతాయి. బాలికలకు, మహిళలకు సాధికారత లభిస్తుంది. ప్రయాణంలో స్వతంత్రత ఉంటుంది. నిర్వహణ ఖర్చు ఉండదు. క్రీడాకారులు ఆసియా గేమ్స్, ఒలింపిక్స్‌లో పాల్గొనడానికి ఉపయోగపడుతుంది.

ఆఫీసుకు వెళ్ళడానికైనా, సంతోషం కోసమైనా పల్లెల్లో ఉన్నవారు సైకిళ్ళపై వెళ్ళే అవకాశం ఎందుకు ఉండకూడదు! ప్రతి ఊరిలో జనాభాకు అనుగుణంగా గ్రామ పంచాయితీకి కొన్ని సైకిళ్ళు కేటాయించాలి. వీటిని అందరూ వాడుకోవాలె. పొలం దగ్గరికి, బడికి పోయేవారు ఈ సైకిళ్ళను వాడుకోవచ్చు. సైకిళ్ళను మాత్రమే అనుమతించే ఆదర్శ గ్రామాలను తయారు చేసుకోవచ్చు. దీనివల్ల ఎన్నో లాభాలున్నాయి. రోడ్డు ప్రమాదాలుండవు. కాలుష్యం తగ్గుతుంది. శ్వాసకోశ సంబంధిత వ్యాధులు అసలే ఉండవు.

ఇదే వ్యూహాన్ని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ వంటి చిన్న, మధ్యస్థాయి పట్టణాలలో అమలు చేయవచ్చు. సైకిల్‌పై వెళ్ళడాన్ని ఒక ప్రశాంతమైన ప్రయాణంగా, ఫ్యాషన్‌గా మార్చాలి. తెలంగాణలోని పలు చిన్న మధ్యతరహా పట్టణాలలో మంచి రహదారులున్నాయి. కానీ ఇవి మెల్లగా ట్రాఫిక్ జామ్ వంటి గందరగోళంలోకి జారుకుంటున్నాయి. కాలేజీలు, పాఠశాలల చుట్టూరా ఉండే కొన్ని కాలనీలను సైక్లింగ్ జోన్స్‌గా ప్రకటించు కుంటే ఉపయోగం.

సైకిల్ ఎంత ఉపయోగకరమనేది పాశ్చాత్య దేశాలను గమనిస్తే అర్థమవుతుంది. డచ్ ప్రభుత్వం ఏటా 595 మిలియన్ యూరోలను సైక్లింగ్ కోసం ఖర్చు చేస్తున్నది. అంటే ప్రతి పౌరుడికి సగటున 35 యూరోలు వెచ్చిస్తున్నది. దీనివల్ల ఒక పౌరుడు సగటున ఏటా 912 కిలోమీటర్లు సైకిల్‌పై ప్రయాణిస్తున్నాడు. దీనివల్ల వైద్యం కోసం చేసే ఖర్చు 19 బిలియన్లు మిగులుతున్నవి. ఇది జీడీపీలో 3 శాతం. తెలంగాణ వంటి ప్రగతిశీల రాష్ట్రం కూడా సైకిల్ సంస్కృతిని పెంపొందిస్తే బాగుంటుంది.

నెదర్లాండ్స్‌లో సగానికి పైగా జనాభా సైకిళ్ళపై ప్రయాణిస్తారు. బెల్జియం, జర్మనీ, నార్వే, ఇంగ్లాండ్, స్వీడన్ తదితర దేశాలలో కూడా సైకిల్ ప్రాముఖ్యం కనిపిస్తుంది. భారత్ ఎప్పుడూ పోల్చుకునే చైనాలో కూడా సైకిల్ పోకడ ఉన్నది. ప్రపంచంలోకెల్లా ఎక్కువ సైకిళ్ళు ఉన్నది షాంఘైలోనే. కార్లకన్నా సైకిళ్ళ సంఖ్యే ఎక్కువ ఉంటుందంటే ఆశ్చర్యపోవలసిందేమీ లేదు. తెలంగాణ నుంచి ఒక అధికార బృందం ఈ దేశాలకు వెళ్ళి సైకిల్ ప్రయాణం కోసం ఏయే సౌకర్యాలు కల్పించాలి, దాని వల్ల ఎటువంటి సత్ఫలితాలు ఉన్నాయనేది అధ్యయనం చేయాలి.

ప్రపంచవ్యాప్త పోకడ నేపథ్యంలో సైకిల్ వ్యాపారం వృద్ధి చెందుతున్నది. ఈ రంగంలో ముందడుగు వేయవచ్చు. పలు సైకిల్ కంపెనీలు పదిహేను నుంచి ఇరవై శాతం మేర ధరలు పెంచాయి. సైక్లిస్టుల వస్తువులకు ఎంతో డిమాండ్ ఉన్నది.




*ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్కచెల్లమ్మలకు ఇచ్చిన హామీ ప్రకారం వైయస్సార్ ఆసరా పథకం ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 50 వ వార్డు పరిధి సత్యనగర్ లో వున్న (280 )సచివాలయంలో వెల్ఫేర్ సెక్రెటరీ మహేష్ ఆధ్వర్యంలో 50 వ వార్డ అభ్యర్థి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ వావిలపల్లి ప్రసాద్ ముఖ్యతిథిగా పాల్గొన్నారు .ఈ కార్యక్రమానికి వార్డ్ సి ఓ సత్యవతి వార్డ్ అధ్యక్షురాలు పప్పల సునీత ,పైడి కృష్ణరావు, సీపాన రాము, వేణు, ఆర్ పీ మేరీ, భవాని, హెచ్ ఆర్ పీ పద్మావతి, సరస్వతి, సుమతి తదితరులు పాల్గొన్నారు.*

## ప్రజా సంకల్పమే సీఎం జగనన్న ధ్యేయం

**- వైకాపా ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె.కె.రాజు**



సీతమ్మధార : వై.యస్.ఆర్ ఆసరా వారోత్సవాలలో భాగంగా సోమవారం వివేకానంద కల్యాణ మండపంలో వైకాపా 24 వార్డు కార్పొరేటర్ అభ్యర్థి సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో డ్వాక్రా ఎస్.ఎల్.ఎఫ్ సంఘాలు మరియు డ్వాక్రా మహిళలలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథి గా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు హాజరయ్యారు. మహిళలకు వై.యస్.ఆర్ ఆసరా ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా కెకె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో ప్రజల సమస్యలను వినతులు రూపంలో తీసుకొని నేను వున్నాను, నేను విన్నాను అంటూ అన్ని సమస్యలపై అధ్యయనం చేసి ప్రజలకు ఎటువంటి పథకాలు ద్వారా లబ్ది చేకూరుతుందో ఆలోచించి ముఖ్యమంత్రి గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి వాటిని రూపకల్పన చేసి పథకాలు అన్ని ప్రజలకు చేరువయ్యేందుకు గ్రామ, వార్డు వాలింటర్ వ్యవస్థ ను పెట్టి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీలను 90శాతం నెరవేర్చి అందరికీ ఆదర్శంగా నిలిచారని, అలాగే ఇప్పుడు వైస్సార్ ఆసరా ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా వారికి ఆర్థిక సాయం అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ పి డి మస్తాన్ బీబీ, మాజీ కార్పొరేటరలు బాణాల శ్రీనివాసరావు, జి వి. రమణి, కార్పొరేటర్ అభ్యర్థులు అనిల్ కుమార్ రాజు , వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు హాజరయ్యారు.




## కవి సమయం

### పరిశుభ్ర ధరిత్రి

ఆరోగ్యమే మహా భాగ్యం అన్నది ఆర్యోక్తి
బలవర్థక ఆహారం చక్కని పరిసరాలు చల్లని గాలి ,
కల్మాష రహిత మనస్సు ఆరోగ్య హేతువు
శుచి శుభ్రత దైనందిన జీవితం లో అవసరాలు
పరిశుభ్రత నెలకొన్న చోత దైవత్వం వెల్లివిరుస్తుంది
మనసుకు పట్టిన మకిలి ,సంకుచితత్వం ప్రక్షళనతో
కాలుష్య రహిత సమాజం సాధ్యం
పరిశుభ్రమైన ఈల్లు లక్ష్మీదేవికి ఆవాసం
స్వచ్ఛత సాధనయే మన లక్ష్యం కావాలి
పంచ భూతాల్లో ఒకతైన ధరిత్రి
మన ఉనికికి ఆధారం
పవిత్ర భూమిని పరిషుద్ధం గా
తీర్చిదిద్దదమే మనందరి నైతిక బాధ్యత, కర్తవ్యం

కవిత రచన :
సి . ప్రతాప్

## పంచాంగం

మాసం :భాద్రపద; తిథి : త్రయోదశి రా.8.44; ఆశ్రేష ప.12.56; రా.వ.12.31ల 2.04.

**మంగళవారం 15-09-2020**

**మేషం** : ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. **వృషభం** :పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సంబంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. **మిథునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయాసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగస్తులు పై అధికారులను మెప్పిస్తారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు అనుకూలిస్తాయి. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. **సింహం** : నిరుద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. పారిశ్రామిక రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలోచనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవకాశాలు లభిస్తాయి. **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. **వృశ్చికం** :ఆలయాలను సందర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయవాదులతో సంప్రదింపులు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరిస్థితులు నెలకొంటాయి. మీ విలువైన వస్తువులు, పత్రాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. **మకరం** :స్త్రీలకు బంధువుల రాక వల్ల ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి యాజమాన్యం తీరు ఆందోళన కలిగిస్తుంది. చేతివృత్తులు, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. ఏజెన్సీ, నూతన కాంట్రాక్టుల విషయంలో పునరాలోచన అవసరం. గృహ నిర్మాణాలు, మరమ్మతులు అనుకూలిస్తాయి. **కుంభం** :తలచిన పనుల్లో జయం లాంటి శుభ సూచకాలున్నాయి. ఎంత ధనం వెచ్చించినా కోరుకున్న వస్తువు దక్కించుకుంటారు. స్త్రీలకు నూతన పరిచయాలు, చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. ఒక వ్యవహారం అనుకోకుండా మీకు అనుకూలిస్తుంది. **మీనం** :ఆడిటర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. క్రయ విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో లౌక్యం అవసరం. నూతన



## సువర్ణముఖి నదీ తీరమున వెలసిన శ్రీకాళహస్తీశ్వరుడు

సువర్ణముఖీ నదీ తీరమున వెలసిన ఈ స్వామి శ్రీకాళహస్తీశ్వరుడు. స్వయంభువు లింగము, లింగమునకెదురుగా వున్న దీపము లింగము నుండి వచ్చు గాలికి రెపరెపలాడును. శ్రీకాళహస్తిని దక్షిణ కాశీ అని అంటారు. ఇక్కడి అమ్మవారు జ్ఞానప్రసూనాంబ, అంబాత్రయములలో ఒకరు. శివలింగము ఇక్కడ వర్తులాకారము వలె గాక చతుర్రసముగ వుంటుంది. ఇది కార్తీకమాసంలో తప్పక సందర్శించవలసిన క్షేత్రం...

స్థల పురాణాల ప్రకారం ఇది బ్రహ్మకు జ్ఞానమును ప్రసాదించిన ప్రదేశం. వశిష్ఠుడు, సాలెపురుగు, పాము, ఏనుగు, బోయడు అయిన తిన్నడు (కన్నప్ప), వేశ్య కన్యలు, యాదవ రాజు, శ్రీ కాళహస్తీశ్వర మాహాత్మం వ్రాసిన దూర్జటి) వంటి వారి కథలు ఈ క్షేత్ర మహాత్మ్యంతో పెనవేసుకొని ఉన్నాయి.

కన్నప్ప అనే వేటగాడు నిత్యం స్వామిని కొలుస్తుండేవాడు . అతని భక్తిని పరీక్షించడానికి స్వామి ఒకరోజు తన కంటినుండి నెత్తురు కార్చేడట. వెం టనే కన్నప్ప తన కన్ను పీకి స్వామి కంటికి అమర్చాడట. అప్పుడు స్వామి రెండవకంటి నుండి కూడ నెత్తురు కారటం మొదలయింది. భక్తుడె%న కన్నప్ప సందేహించకుండా తన రెండవకన్ను కూడా పీకి స్వామికి అమ ర్చాడు. స్వామి ప్రత్యక్షమె% భక్తుడె%న కన్నప్పని కరుణించి ముక్తి ప్రసాదిం చాడు. ఈ దేవాలయము చాలా పెద్దది, పై కప్పుపై రంగులతో చిత్రించిన అనేకములయిన చిత్రములు వున్నాయి. మణికుండేశ్వరాఖ్య అనే మంది రమువున్నది. కాశీ క్షేత్రములో వలె ఇక్కడ చనిపాయే వారికి పరమశివుడు ఓంకార మంత్రమును, తారక మంత్రమును ఉపదేశించి మోక్షము ఇచ్చునని భక్తుల నమ్మకము. పాతాళ విఘ్నేశ్వరాలయం: దేవాలయ ప్రాంతము లోనే పాతాళ విఘ్నేశ్వరాలయము కలదు. దేవాలయమునకు సమీప ములోగల కొండపై భక్త కన్నప్పకి చిన్న ఆలయము నిర్మించారు. శ్రీకాళహస్తీశ్వరాలయము రాజగోపురము యొక్క సింహద్వా రము దక్షిణాభిముఖము. స్వామి వారు ఉత్తరాభిముఖులె% వుంటారు. ఆదిశంకరులు ఇక్కడ శ్రీ చక్రము స్థాపించారు. ఈ క్షేత్రమునకు గల ఇతర నామములు దక్షిణకె%లాసమనియు, సత్య మహా భాస్కరక్షేత్రమనియు, సద్యోముక్తిక్షేత్రమనియు, శివానం దైక నిలయమనియు పేర్కొనటం జరిగింది. మహా శివరాత్రినాడు ఇక్కడ బ్రహ్మాండమైన ఉత్సవం జరుగుతుంది.నాలుగు దిక్కుల దేవుళ్ళు: గుడి గర్భాలయంలోని శ్రీకాళ హస్తీ శ్వర, జ్ఞాన ప్రసూనాంబ విగ్రహాలు. శ్రీకాళహస్తీశ్వర ఆలయం నిర్మాణంలో ఒక ప్రత్యేకత ఉంది. ఇక్కడ వినాయ కుడు, శ్రీకాళహస్తీ శ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, దక్షిణా మూర్తి ఒక్కొక్కరు ఒక్కొక్క దిక్కునకు అభిముఖులె% ఉన్నారు. ఆలయ దర్శనం ద్వారా చతుర్విధ పురుషార్థ సిద్ధి లభిస్తుందనడానికి ఇది సూచన అని భక్తుల విశ్వాసం. పాతాళ

### సంకీర్తన

గణపతి ఉత్తరాభి ముఖునిగాను, జ్ఞాన ప్రసూనాంబ తూర్పు ముఖం గాను, కాళ హస్తీశ్వరుడు పశ్చిమ ముఖంగాను దక్షిణామూర్తి దక్షిణ ముఖం (మహా ద్వారం ఎదురు)గాను ఉన్నారు. కాళహస్తిలోని శివలింగం పంచ లింగాలలో వాయులింగంగా ప్రసిద్ధి చెందింది. (కంచి ఏకాంబరేశ్వరుడు పృఎథ్వీలిం గము, శ్రీరంగం వద్ద జంబుకేశ్వరుడు జలలిం గము, అరుణాచలంలో తేజోలింగము, చిదం బరంలో ఆకాశలింగము). స్వామి వాయుతత్వ రూపానికి నిదర్శనంగా గర్భగుడిలోని కుడివైపున ఉన్న రెండు దీపాలు ఎప్పుడూ చలిస్తూ ఉంటా యని చెబుతారు. రాహు కేతు క్షేత్రమని ప్రసిద్ధి పొందింది. పుత్ర శోకానికి గురైన వశిష్ట మహర్షికి పరమేశ్వరుడు పంచ ముఖ నాగలింగేశ్వరునిగా దర్శన మిచ్చాడట. ఈ నాగరూపమునే బ్రహ్మ దేవుడు కూడా అర్చిం చాడట. ఈ నాగరూపం కారణంగా ఈ క్షేత్రానికి రాహు కేతు క్షేత్రము అని పేరు వచ్చింది. సర్ప దోషము, రాహు కేతు గ్రహ దోషాలనుండి నివారణ కోసం ఈ స్వామిని పూజిస్తారు.

### గౌరీశ్వర స్వామి పుష్కరిణిలో
# చేపల పెంపకం కు వేలం



గౌరీశ్వర ఆలయ మండపంలో చాపల చెరువుకు పాట నిర్వహిస్తున్న దేవాదాయ శాఖ అధికారులు.

చోడవరం : పట్టణంలోని స్వయంభూ గౌరీశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణం పుష్కరిణిలో చేపలు పెంపకం కు సోమవారం వేలంపాట నిర్వహించారు. 2021 - 22 సంవత్సరానికి చేపల పెంపకం కు వేలం పాట నిర్వహించగా వడ్డాది గ్రామానికి చెందిన బేరా అప్పలరాజు 92 వేలకు కైవసం చేసుకున్నట్లు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వి శ్రీనివాసరాజు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి వి.ఎల్.ఎ.శాస్త్రి, ఆలయ చైర్మన్ గూడూరు సత్యనారాయణ, మూర్తి, జగన్, సూర్యకుమారి, అర్చకులు, 14 మంది పాట దారులు తదితరులు పాల్గొన్నారు.

# సవ్యసాచి గాడిచెర్ల హరిసర్వోత్తమరావు



విశాఖపట్నం : గాడిచెర్ల హరిసర్వోత్తమరావు ఒక చేతితో గ్రంథాలయోద్యమాన్ని, మరోచేత వయోజన విద్యా ఉద్యమాన్ని విజయవంతంగా నడిపించిన సవ్యసాచి అని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎన్.లలిత అన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం గురజాడ స్మారక కేంద్ర గ్రంథాలయంలో జరిగిన గాడిచెర్ల జయంతి ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై లలిత మాట్లాడుతూ గాడిచెర్ల విజ్ఞాన చంద్రికామండలి స్థాపనలో కీలక భూమిక పోషించారని, వందేమాతరం ఉద్యమంలో పాల్గొన్నారని, కర్నూలు జిల్లా నుండి మద్రాసు కౌన్సిల్‌కు ఎన్నికయ్యారని, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం అధ్యక్షులుగా ఎనలేని సేవలం దించారని అన్నారు. కార్యక్రమంలో తొలుత హరిసర్వోత్తమరావు చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సముద్రాల గురుప్రసాద్, ఉపాధ్య క్షురాలు ఎం సుభద్రాదేవి, విశ్రాంత జిల్లా ఆడిట్ అధికారి కంచర్ల రాజేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామభద్రారాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ డిప్యూటీ లైబ్రేరియన్ గోపాలరావు, శ్రీనివాస్, చుక్కా మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



జీవీఎంసీ 3వ జోన్ 28వార్డ్ లో వైస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ లో భాగంగా ఇంటింటికి పోషణ కిట్‌లను వైస్సార్సీపీ వార్డ్ ప్రెసిడెంట్ రంధి గోపికృష్ణ, బంగారం మెట్ట సచివాలయం అడ్మిన్, గ్రామ వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ ఫెడరేషన్ కో-ఆర్డినేటర్ ప్రత్యూష డానియల్, భారతి అందజేశారు.

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై
# సీపీఐ నాయకుల నిరసన



ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

చోడవరం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఖరిపై సిపిఐ నాయకులు సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్ టీ సి కాంప్లెక్స్ అవుట్ గెట్ ప్రధాన రహదారి వద్ద పార్టీ జెండాలు పట్టుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుకు దారాదత్తం చేస్తుందని విమర్శించారు. అలాగే రాష్ట్రంలో దళితుల పట్ల, హిందూ దేవాలయాల పట్ల ఇటీవల ఎక్కువయ్యాయని, భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా ప్రభుత్వం వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నేమాల నర్సింగరావు, నూకరాజు, శ్రీనివాస రావు, గౌరీ శంకర్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ పాలనలో భవిష్యత్తుకు బంగారుబాట

**- వైకాపా నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్**

విశాఖ సిటీ : పేద కుటుంబాలకు చెందిన బాలింతలు, గర్భవతులు, చిన్నారులు కు సంపూర్ణ పోషణ అందిస్తూ, అక్కచెల్లమ్మల ఆరోగ్యాన్ని, బాలల భవిష్యత్తు ను బంగారు బాటను సీఎం జగన్మోహన్ రెడ్డి కల్పించారని వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. చినవాల్తేర్ పీతల వీధి లో అంగన్వాడీ కేంద్రంలో గర్భిణి స్త్రీలు కు, బాలింతలకు, పౌష్టికాహారం అందజేశారు. అనంతరం జగనన్న ఆసరా పథకం యొక్క విశిష్టతను తెలియజేశారు. అనంతరం అంగన్వాడీ నుంచి ప్రీ స్కూల్ సర్టిఫికెట్ ను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



వైస్సార్ ఆసరా వారోత్సవాలు లో భాగంగా సోమవారం చినవాల్తేర్ చిన్న హాస్పిటల్ వద్ద భారీ సంఖ్యలో డ్వాక్రా మహిళలు, లబ్ది దారులు సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా సీఎం జగన్ గారు నిలిచారని అన్నారు. ప్రతి కుటుంబం కూడా ఏదో రూపంలో సంక్షేమ పథకాలు అందుతున్నాయి అని, దీనికి కారణం సీఎం జగన్ 2648 కిలోమీటర్లు పాదయాత్ర లో ప్రజలు కష్టాలను స్వయంగా తెలుసుకోవడమే అని అన్నారు. కార్యక్రమంలో మస్తాన్ బేబీ, పుణ్యవతి, శివ, వైసీపీ శ్రేణులు, ఆర్ పిలు, మహిళలు పాల్గొని కేక్ కట్ చేసి సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# మానవత్వం పరిమళించిన వేళ

గాజువాక : ఆపదలో ఉన్న వ్యక్తిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని 64వ వైసిపి నేత పితాని అన్నవరం పిలుపునిచ్చారు. పెదగంట్యాడ మండలం 64 వ వార్డు యాత పాలెం గ్రామంలో ఉంటున్న చెల్లుబోయిన శ్రీనివాస రావు గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. శ్రీనివాసరావు ఆదుకునేందుకు గ్రామ ప్రెసిడెంట్, వార్డు వైసిపి నేత పితాని అన్నవరం ముందుకు వచ్చి వైద్య ఖర్చులు నిమిత్తం ఐదువేల రూపాయలను శ్రీనివాసరావుకు సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకు నేందుకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. తనకున్నంతలో ఇతరులకు ఆదుకునేం దుకు ఉపయోగించాలని అప్పుడే సమా జంలో గుర్తింపు, మానవత్వానికి విలువుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంపంగి ఈశ్వరరావు, సారి పిల్ల అప్పారావు, సంమంగి సూర్యనారాయణ, హరికృష్ణ, నరేష్, పైడ్రాజు, గోవిందు, శ్రీరామ్ గ్రామ యువకులు వైసీపీ నేతలు పాల్గొన్నారు.



నగదును అందజేస్తున్న శ్రీనివాసరావు

# ఆరోగ్య ఉత్తరాంధ్ర జగనన్న లక్ష్యం

**వైఎస్ఆర్‌సీపీ యువజనన రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ తుళ్ళి చంద్రశేఖర యాదవ్**

విశాఖపట్నం : వైఎస్ఆర్‌సిపి యువజనన రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ తుళ్ళి చంద్రశేఖర యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క పేదవాడు ఆరోగ్యంగా ఉండాలని ఉన్నతమైన వైద్యం అందుబాటులోకి రావాలని ఆంధ్రప్రదేశ్ ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా చేయాలనే లక్ష్యంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు రాష్ట్రంలో ప్రతి ఒక్క పార్లమెంట్ నియోజకవర్గం లో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నందుకు యావత్ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు మీకు రుణపడి ఉంటాము అని మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. మొదటి విడతగా 2050 కోట్లు మంజూరు చేయడం జరిగింది ఆల్రెడీ మన రాష్ట్రంలో 10 మెడికల్ కళాశాలలు ఉండగా మరో 11 మెడికల్ కళాశాల పెట్టాలని నిర్ణయించుకుని అందుకు హర్ష ధ్వనులతో ఆహ్వానించదగ్గ చారిత్రాత్మక నిర్ణయం.విశాఖపట్నం జిల్లా పాడేరులో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు ఐదు వందల కోట్లు మంజూరు అయింది దీనిలో భాగంగా ఏర్పాటు చేయబోయే అనుబంధ ఆసుపత్రులకు ఆధునిక వసతులతో ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి ఆసుపత్రికి అనుబంధంగా రిసోర్స్ సెంటర్ ఆధునిక లేబరేటరీస్ ని కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఆలోచన. విజయనగరం జిల్లాలో ఇప్పటికే ఓ మెడికల్ కాలేజీ తో పాటు ఆస్పత్రికి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది ఇదే పద్ధతిలో శ్రీకాకుళంలో ఉద్దానం కిడ్నీ బాధితులు సమస్య పరిష్కారంలో భాగంగా ఆస్పత్రి డయాలసిస్ కేంద్రం తో పాటు రిసర్చ్ కేంద్రం ఏర్పాటు కు కూడా ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది . వైద్యం తో పాటు ఉపాధి వలన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఏర్పడతాయి అందుకు యువత మొత్తం జగనన్నకు రుణపడి ఉంటాం. మొత్తం మీద జగన్ అన్న ప్రజా ఆరోగ్యం పట్ల చానా శ్రద్ధ వహిస్తూ నా రాష్ట్రంలో ఏ పేదవాడు వైద్యం లేక చనిపోకూడదు అనే తపనతో పని చేస్తున్న జగనన్నకు మరొక్కసారి హృదయ పూర్వకంగా ఉత్తరాంధ్ర ప్రజలు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామ.



తుళ్ళి చంద్రశేఖర యాదవ్

# మహిళలకు గొప్ప కానుక వైఎస్ఆర్ ఆసరా



అనకాపల్లి : మహిళలకు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి జగనన్న ఇస్తున్న మరో గొప్ప కానుక వైఎస్ఆర్ ఆసరా అని అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్ అన్నారు ఏ ప్రభుత్వంలో జరగని విదంగా వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల లో భాగంగా అనకాపల్లి మండలం మామిడిపాలెం గ్రామంలో మహిళలకు చెక్కులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఇందులో 70 గ్రూపులకు (689సభ్యులు) గాను 63 గ్రూపులకు ఒక కోటి 87 లక్షలు ఋణ మాఫీ జరిగిందని అయన అన్నారు. ప్రజలు ఇదివరకు ఎన్నో ప్రభుత్వాలు మాటలు చెప్పే ప్రభుత్వాలు చూశారు కానీ మొట్ట మొదటి సారిగా అడగకుండా చేసిన ఎన్నో ఎన్నోనోసంక్షేమ పథకాలను అభివృద్ధి పనులు చేసి చూపించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిమాత్రమేనని రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి రాష్టాన్ని ప్రగతి పదంలో శరవేగంగా అభి వృద్ధి సాధిస్తూ ముందుకు వెళ్తా రని ఆశాభావాన్నిఆయన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొర్లి సూరి బాబు. రాజబాబు సేనాపతి హరి కృష్ణ.బొడ్డపల్లి నాగేష్.కెళ్ళిపెళ్ళి శ్రీను.బంధం చిన్న కరణం రమణ. ఒబిరెడ్డి అప్పారావు, ఉప్పులూరి శ్రీను, గౌరు నాగరాజు వాలింటర్లు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పీలాకు కరోనా

అనకాపల్లి : అనకాపల్లి మాజీ శాసనసభ సభ్యులు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ కు కరోనా పాజిటివ్ గా నిర్ధారణ అయ్యింది. కరోనా లక్షణాలు కనిపించడంతో శుక్రవారం నాడు టెస్టులు నిర్వహించగా పాజిటివ్ వచ్చింది. వెంటనే విశాఖపట్నం లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. గత మూడు రోజులుగా చికిత్స పొంది,కొద్దిగ కోలుకున్న అనంతరం సోమవారం ఉదయం డిశ్చార్జ్ అయ్యి ఇంట్లో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ తన ఆరోగ్యం బాగానే ఉందని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, తన అభిమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. వైద్యుల సూచనల మేరకు ఇంకో 20రోజులు హోమ్ క్వారంటైన్ లో(ఇంట్లోనే) వుండనున్నట్టు తెలిపారు. సమస్యల పై తనను కలవాలని అనుకునే నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు, నాయకులు ఫోన్ ద్వారా మాట్లాడవచ్చని చెప్పారు.



# విశాఖ ఉక్కులో జాతీయ హిందీ దినోత్సవాలు



గాజువాక: విశాఖ ఉక్కులో జాతీయ హిందీ దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.ఎన్.ఎల్-వైజాగ్ స్టీల్ సి.ఎం.డి పి.కె.రథ్ జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా సందేశమిస్తూ, హిందీ చాలా శక్తివంతమైన భాష అని, సామాజిక సంబంధాలను బలోపేతం చేసేదని, దేశంలో అన్ని భాషలలోను పదాలను తనలో ఇముడ్చుకుపోగల సామర్ధ్యం ఉన్నదనీ తెలిపారు. "భారతదేశంలో అనుసంధాన భాషగా హిందీ యొక్క పాత్ర" అన్న విషయం మీద 14, సెప్టెంబర్ 2020 న జాతీయ హిందీ దినోత్సవాల సందర్భముగా ఆర్.ఐ.ఎన్.ఎల్.-విశాఖ ఉక్కులో జరిగిన ఒక వెబినార్లో సి.ఎం.డి పై సందేశాన్ని, సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్) కె.కె.ఘోష్, విడుదల చేశారు. ఈ వెబినార్ లో జి.ఎం. రాజభాష, ఎడ్మిన్ ఇంఛార్జ్, ఆర్.ఐ.ఎన్.ఎల్. లలన్ కుమార్, దేశవ్యాప్తంగా ఉన్న విశాఖ ఉక్కు మార్కెటింగ్ రీజనల్, బ్రాంచ్ ఆఫీసు ఉద్యోగులు, హిందీ కోర్డినేటర్స్ మరియు టోలిక్ సంస్థల సభ్యులు పాల్గొన్నారు. అతిథి ఉపన్యాసకులుగా విశ్రాంత ఏ.జి.ఎం. (హిందీ), ఆర్.ఐ.ఎన్.ఎల్. ఎస్. క్రిష్ణబాబు వ్యవహరించారు. ఆర్.ఐ.ఎన్.ఎల్. లో కోవిడ్ జాగ్రత్తలు పాటిస్తూ, హిందీ పోటీలు, కార్యక్రమాలు హిందీ మాసపు ఉత్సవాల సందర్భంగా...

ఒక నెల పాటు జరుపుతున్నట్లు తెలిపారు. హిందీ భాషను సమర్ధంగా అమలుపరిచినందుకు, 2019-20 సం. నకు గానూ, ఆర్.ఐ.ఎన్.ఎల్.కు "రాజభాష కీర్తి పురస్కార్" ప్రథమ బహుమతి లభించిందని ఆ బహుమతి ప్రదా నోత్సవము ఢిల్లీలో తరువాత జరుగుతుందని తెలిపారు. హిందీ వాడకంలో ఉత్సాహంగా పాల్గొంటూ సంస్థకు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చినందుకు, ఆర్.ఐ.ఎన్.ఎల్. ఉద్యోగ పరివారాన్ని సి.ఎం.డి డైరెక్టర్లు అభినందించారు.

# మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన



ధర్నా చేస్తున్న సిపిఐ నాయకులు

నాతవరం : మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజాస్వామ్య, నైతిక విలువల పరిరక్షణకు అఖిలభారత నిరసన దినం పాటించాలన్న సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు సోమవారం నాతవరం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి డొక్కా అజయ్‌బాబు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోడీ తీసుకున్న ప్రజావ్యతిరేక విధానాల ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందన్నారు. నిరుద్యోగం, పేదరికం నానాటికీ పెరిగిపోతుందన్నారు. ఎంతో మంది జీవనోపాధి కోల్పోయి దయనీయ స్థితి అనువిస్తున్నారన్నారు. కరోనా విపత్కర పరిస్థితిని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తమకు అనుకూలంగా మలచుకుందన్నారు.

కేంద్రం ప్రకటించిన 20 లక్షల కోట్ల రూపాయల ఆత్మనిర్భర్ ప్యాకేజీ వద్ద పేద, సామాన్య మధ్య తరగతి వర్గాలకు ఏ మాత్రం ప్రయోజనం లేద న్నారు. మత, ప్రాంతీయ విద్వేషాలు పెచ్చరిల్లు తున్నాయన్నారు. దళితులపై దాడులు పెరిగిపోతున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాలి



అనకాపల్లి : జర్నలిస్టులను కరోనా వారియర్స్‌గా గుర్తించి, ఆదుకోవాలని, ఏపిడబ్ల్యు జెఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్షులు బి. వెంకటేష్ డిమాండ్ చేసారు. సోమవారం స్దానిక ఆర్డీవో కార్యాలయ అధికారికి ఈ మేరకు జర్న లిస్టుల తరపున వినతిపత్రం అందజేసారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ కరోనా వైరస్ మూలంగా అనేక మంది జర్నలిస్టులు వ్యాది బారీన పడ్డారన్నారు. వార్తల సేకరణలో విలేకరులు అనేక ఇబ్బందులు పడు తున్నారని, చెప్పారు. పోలీసులు ఆరోగ్య సిబ్బంది, పారిశుధ్య సిబ్బందితో పాటు జర్నలిస్టులను కూడా కరోనా వారి యర్స్ గుర్తిస్తే సముచిత గౌరవం ఇచ్చినట్లు అవుతుంద న్నారు. అనేక మంది జర్న లిస్టులు దేశ వ్యాప్తంగా ఈ వ్యాదితో మృతి చెందారని, ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం జర్నలిస్టులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పెంటకోట సురేష్, శేఖర్, రామకృష్ణ, గంటా శ్రీను, వై. నాగు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుండి 30 తేదీ వరకు
# శ్రీ సూర్యనారాయణస్వామి దేవాలయం మూసివేత



అరసవల్లి : ప్రత్యక్ష దైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం రేపటినుండి అనగా 16-09-2020 నుండి 30-09-2020 వరకు శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ నివాస్ ఆదేశాల మేరకు ప్రస్తుతం దేవాలయం చుట్టుపక్కల కంటోన్మెంట్ రెడ్ జోన్ ఉన్నందున దేవాలయమునకు వచ్చు భక్తుల దర్శనములు నిలిపి వేయడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి మీ హరి సూర్య ప్రకాష్ ఓ ప్రకటనలో తెలియజేశారు. కావున భక్తులు సహకరించవలసిందిగా కోరుతున్నాము. శ్రీ స్వామి వారికి నిత్యం జరుగు పూజాది కార్యక్రమాలు యధావిధిగా జరుగును.

## కలిగొట్ల ఆధ్వర్యంలో వద్దాశ్రమంలో
# వృద్ధులకు దుస్తులు పంపిణీ



భీమునిపట్నం : ఫౌండేషన్ ఆధ్వర్యంలో భీమిలి మండలం నిడిగట్టు గ్రామంలో ఉన్నటువంటి శ్రీ సాయిబాబా సద్గురు వృద్ధాశ్రమము నందు వృద్ధులకు చీరలు,మాస్కులు, పంచెలు పంపిణీ చేశారు. ఐ. ఆర్.ఎస్ మాజీ చీఫ్ కమీషనర్ ఆఫ్ ఇన్ కం టాక్స్( పి.వి రావ్) హైదరాబాద్ సోదరి స్వర్గీయ అడ్డగర్ల పద్మావతి జ్ఞాపకార్థం వీరి సహాయ సహకారాలతో 50 మంది వృద్ధులకు చీరలు, లోపంచెలు,మాస్కులు, అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రికి భోజనం, ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పసుపులేటి అభిషేక్, గంధ రాము, మొకర శంకర్, నమ్మి అశోక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 46వ వార్డులో వైయస్ఆర్ సంపూర్ణ పోషణ



తాటిచెట్లపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధి 46వ వార్డు కస్తూరి నగర్ అంగన్వాడి కేంద్రంసిబ్బంది ఆధ్వర్యంలో వైయస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లల, మహిళల పోషణ బంగారు భవిష్యత్తుకు రక్షణ. పౌష్టిక ఆహార మాసోత్సవంనకీ ముఖ్య అతిధిగా, 46 వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కటుమూరి సతీష్ చేతుల మీదుగా పిల్లల తల్లులకు వైయస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్టు ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కె,చిన్న, కె ఈశ్వరరావు,ఎన్ కృష్ణ, కె,లావణ్య, రామరావు, అంగవాడి టిచర్ విజయలక్ష్మి, అప్పల నారయణమ్మ మరియు సచివాలయం సిబ్బంది అడ్మిన్ అభి, శిరీష, నాయుడు, రమాదేవి, సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# డా.సీదిరి అప్పలరాజుకు మత్స్యకారుల అభినందనలు



మత్స్య శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును అభినందిస్తోన్న రాష్ట్ర జాలరి సంఘం అధ్యక్షులు కదిరి రాము తదితరులు

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాలారికుల సంక్షేమ సంఘం నాయకులు మత్స్య శాఖామంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ను పలాసలోని ఆయన స్వగృహంలో కలిసి అభినందించారు. ఆయ నను దుశ్శాలువతో కప్పి పుష్పగుచ్ఛమిచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా మత్స్యకార పలు సమస్యలతో పాటు, మత్స్య కారులను ఎస్టీ జాబితాలో చేర్చే క్రమంలో చర్యలకు ఉపక్రమిం చాలని విన్నవించారు. ఆయ నను కలిసిన వారిలో రాష్ట్ర జాలారి కుల సంఘం అధ్యక్షుడు కదిరి రాము, ప్రతినిధులు వాడ మొదుల రామ చంద్ర, మత్స్య కారనాయకులు ఎం.గురుమూర్తి, కె.దేవరాజు, సంఘ సేవకులు ఎస్. సోమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై జరుగుచున్న
# సంఘటనలకు నిరసనగా టీడీపీ ఆధ్వర్యంలో పూజలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరంలో తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు రాష్ట్రములో ఇటీవల కాలంలో హిందూ దేవాలయాలపై జరుగుచున్న సంఘటనలకు నిరసనగా స్దానిక తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కొండ దిగువన శ్రీ సత్యదేవుని తొలిపావాంచ వద్ద స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయ కుడు, న్యాయవాది రాజాల చిట్టిబాబు మాట్లా డుతూ హిందూ దేవాలయాలపై ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సరమర్ల. మధుబాబు, మెరపల. నరసయ్య, బండారు సురేష్, రాయి. శ్రీను, ఇనకోటి వీరబాబు, కె.కృష్ణ, పి.సత్తిబాబు పాల్గొన్నారు.

# ఎండిఎం కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ వినతి



ఎంఈఓ కార్యాలయం వద్ద వినతి పత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులు

చోడవరం : ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్నా మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని భోజన పథక కార్మికులు ఎం ఈ ఓ కార్యాలయం వద్ద సోమవారం వినతి పత్రం అందజేశారు. సి ఐ టి యు ఆధ్వర్యంలో స్థానిక విద్యావనరుల కేంద్రం వద్ద తమ నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కరోనా కారణంగా ఎం డి ఎం కార్మికులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

వేతనాలు వెంటనే చెల్లించాలని, అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాడు - నేడు కార్యక్రమం ద్వారా వంట షెడ్లను నిర్మాణం చేపట్టాలని, నవ ప్రయాస, పెండింగ్ వేతనాలను, 2019 జూలై బకాయి బిల్లులు, వంటపాత్రలు, గ్యాసు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్య క్రమంలో సిఐటియు నాయ కులు నాయుడు, ఎండి ఎం కార్మికులు బుచ్చి రాజమ్మ, చిన్న తల్లి, సన్యాసమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్దే లక్ష్యం

## నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్




గొలుగొండ : మహిళల ఆర్థికాభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్‌గణేష్ అన్నారు. సోమవారం గొలుగొండ మండల కేంద్రంలో వైయస్సార్ ఆసరా పథకాన్ని ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. అనంతరం డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం ముఖ్య మంత్రి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికల ఇచ్చిన

హామీల్లో భాగంగా డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేశారన్నారు. 90 శాతం హామీలు నెరవేర్చారన్నారు. సంక్షేమం, అభివృద్యే ధ్యేయంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు సుర్ల వెంకట గిరిబాబు, చిటికెల భాస్కర్ నాయుడు, లెక్కల సత్యనారాయణ, కసిరెడ్డి సత్యనారాయణ, తహశీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ డేవిడ్‌రాజు, వెలుగు ఏపిఎం గోవింద రావు, ఎస్సై నారాయణరావు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

## ప్రభుత్వ లెక్చరర్స్ పోస్టు పరీక్షల నిర్వహణ విజయవంతం చేయాలి

*- జిల్లాలో 4 పరీక్ష కేంద్రాలు - ఈ పరీక్షల కు జిల్లా నుండి 442 మంది హాజరు కానున్నారు.*

*- కోవిడ్ 19 నిబంధనలు పాటిస్తూ పరీక్షలు నిర్వహించాలి - జిల్లా రెవెన్యూ అధికారి మాలోల*



కడప : ఈ నెల 15, 16 తేదీలలో జరుగనున్న ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ప్రభుత్వ డిగ్రీ కాలేజీలలో ప్రభుత్వ లెక్చరర్స్ పోస్టుకు నియామకాల పరీక్షల ను విజయవంతం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి మాలోల సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాల్ నందు ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రభుత్వ లెక్చరర్స్ పోస్టుకు నియామకాలకు పరీక్షల ఏర్పాట్ల పై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ లెక్చరర్స్ పోస్టుకు నియామకాలకు పరీక్షలు ఈ నెల 15, 16 తేదీ లలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

ఈ పరీక్షల కు జిల్లా నుండి 442 మంది హాజరు కానున్నారన్నారు. ఈ పరీక్షలు జిల్లాలో అన్నమయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ స్, కడప, సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ప్రొద్దుటూరు, ఎస్ వి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, కడప, శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సు అండ్ టెక్నాలజీ, కడప 4 (నాలుగు) పరీక్ష కేంద్రాలలో నిర్వహించడం జరుగుతోందన్నారు. కోవిడ్ 19 నిబంధనలు పాటిస్తూ పరీక్షలు నిర్వహించాలన్నారు. సదరు పరీక్షలు ఉదయం దఫా 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, మధ్యాహ్నం దఫా 3.00 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు ఒక గంట ముందే రావాలని, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదన్నారు. అందుకు సంబంధిత అధికారులు తనిఖీ చేసి అనుమతించాలన్నారు. కోవిడ్ - 19 నియమ నిబంధనలు పాటించాలని, మాస్కు, శానిటైజర్, చేతి తొడుగులు పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు, ఒక ఏఎన్ఎం తో మందులు, ప్రథమ చికిత్సకు ఏర్పాటు చేయాలని, పరీక్షల సమయంలో అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణ ప్రణాళిక బద్ధం గా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి గంగయ్య, ఏపిపిఎస్సి సెక్షన్ ఆఫీసర్లు వసంత కుమార్, ప్రశాంత్ కుమార్, లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెంటెంట్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం



దేవరాపల్లి : మండలంలోని నాగయ్యపేట గ్రామానికి చెందిన ఆదిరెడ్డి పోలయ్య, తండ్రి (లేటు) రామ నాయుడు, 70 సంవత్సరాల వయసు కలిగిన వ్యక్తి ఈ ఏడాది జనవరి 18వ తేదీన నుండి మతిస్థిమితం లేక ఇంటి నుండి వెళ్లిపోయినట్లు, మరల తిరిగి రా లేనట్లు వాళ్ళ అన్నయ్య కొడుకు అయిన ఆదిరెడ్డి సతీష్ సోమవారం స్థానిక స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఏఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు కావున పై వ్యక్తి యొక్క ఆచూకీ తెలిసిన యెడల వెంటనే మాకు తెలియజేయాలని కోరారు. మా యొక్క ఫోన్ నెంబర్లు 9440796092, 08934248333 తెలిసిన వారు వెంటనే సమాచారం అందించాలని కోరారు.

## కిరణాషాపులలో ఆకస్మిక తనిఖీలు

అక్రమంగా నిల్వ ఉంచిన ఖైనీలు, గుట్కాలు పట్టివేత

పరవాడ : పరవాడ పరిదిలో గల కిరణాషాపులో సోమవారము తనిఖీలు నిర్వహించగా రెండు కిరణాషాపు యాజమాన్యలు ఖైనీలు, గుట్కాలు అక్రమంగా నిల్వ ఉంచారు అన్నారు. ఈ సంఘటనపై పరవాడపోలిసులు తెలిపిన వివరాలు ప్రకారము మండలములో కిరణా షాపుల్లో సోమవారము తనిఖీలు నిర్వహించగా సినిమాహల్ కు చెందిన మనీషా పాన్ షాపులో 17401రూపాయాలు,లంకెలపాలెంనికి చెందిన యస్ వి యస్ కిరణా జనరల్ స్టోర్స్ లో 830రూపాయల విలువగల ఖైనీ, గుట్కాలు అక్రమంగా నిల్వ ఉంచినవిపట్టుకొని స్వాదీనం పరుచుకున్నామని అన్నారు. దీనిపై పరవాడ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జేసీ



భీమునిపట్నం : గ్రామ/వార్డు సచివాలయాల పరీక్షలు ఈ నెల 20 తేదీ నుండి 26 వ తేదీ వరకు జరుగనున్న పరీక్ష ల కేంద్రాలను సోమవారం జేసీ వేణుగోపాల్‌రెడ్డి వసతుల గురించి పరిశీలించారు. అనంతరం ఇన్విజ్ లెటర్స్. కి శిక్షణా తరగతులు ఐసిడిఎస్ కార్యాలయం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జోనల్ కమీషనర్ సిహెచ్ గోవిందరావు, తహశీల్దార్ వెంకట ఈశ్వర రావు, ఎంఈఓ అమృత భాలా మణి, ఐసిడిసి పీఓ వేంకటేశ్వరి తది తరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ వారోత్సవాలు కరోనా కారణంగా రద్దు

భీమునిపట్నం : నాగవంశీయుల కులదేవత శ్రీ శ్రీ శ్రీ మరిడి మాంబ అమ్మవారి మహోత్సవం ఈ ఏడాది కరోనా కారణంగా రద్దు చేస్తున్నట్లు ఆలయ సంక్షేమ సంఘం సభ్యులు ప్రకటించారు. సోమవారం అర్ధరాత్రి ఆలయ ప్రాంగణంలో ఆలయ సంక్షేమ సంఘం పెద్దలు గాడు అప్పలనాయుడు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగవంశీయుల కులదేవ మరిడిమాంబ జాతర ప్రతీ ఏడాది ఘనంగా నిర్వహించేవారమనీ, కానీ ఈ ఏడాది కరోనా కారణంగా రద్దు చేస్తున్నట్లు తెలిపారు. అయితే అక్టోబర్ 10న మరిడిమాంబ వారాలు జరుపుతున్నామనీ చెప్పారు. కరోనా నేపథ్యంలో వారాలు కూడా నియమ నిబంధనలు పాటించి చేయనున్నట్లు పెద్దలు చెప్పారు.

## రాజకీయ లబ్ధికోసమే క్రైస్తవులను బలిపశువుగా వాడుకుంటున్నారు

ఎ.పి.సి.ఎల్.ఎఫ్ ఆధ్వర్యంలో సమావేశం

భీమునిపట్నం : ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల నుంచి వివిధ క్రైస్తవ చర్చిలు, స్వచ్ఛంద సంస్థలు, పారా చర్చి సంస్థల రాష్ట్ర అధిపతులు కలిసి అత్యవసర ఆన్‌లైన్ సమావేశానికి హాజరైయ్యారని ఎ.పి.సి.ఎల్.ఎఫ్ ఛైర్మన్ అలీవర్ రాయి తెలిపారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ క్రైస్తవులపై కొంతమంది రాజకీయ నాయకులు, మతవిద్వేషకులు నిర్వహిస్తున్న దాడులను దృష్టిలో ఉంచుకుని ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అంతర్వేది రథాన్ని తగలబెట్టడాన్ని రాష్ట్ర క్రైస్తవ నాయకులు ఖండించడమే కాకుండా ఈ సంఘటన పై సిబిఐ విచారణను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించినట్లు చెప్పారు.రథాన్ని తగలబెట్టడంలో క్రైస్తవులను బహిరంగంగా నిందించిన కొంతమంది రాజకీయ నాయకులు చేసిన ఆరోపణలు ను ఖండించారు. నిజానిజాలు తెలియకుండ అపరిపక్వ వ్యాఖ్యలు మత హింసను ప్రలోభపెట్టడానికి మరియు మత విద్వేషాన్ని రేకెత్తించడానికి ఆహ్వానం పలికేలా ఉన్నాయని, సబబు కాదని వెల్లడించారు. అలాంటి ప్రకటనలను నిశితంగా పరిశీలించి అట్టివారిపై తగిన చర్యలు తీసుకోవడానికి న్యాయనిపుణుల అభిప్రాయాన్ని కోరాలని అభిప్రాయపడ్డారు. కొన్ని రాజకీయ పార్టీల నాయకులు యుపిలో ఇంతకుముందు జరిగిన వాటిని మార్గదర్శకంగా హిందుత్వ ఎజెండాను మాత్రమే అనుసరిస్తున్నారని ఇటువంటి గందరగోళం ప్రతికూలత తిరోగమన పురోగతికి దారితీస్తుందని వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం క్రైస్తవులకు అనుకూలంగా ఉందనే అపోహను కూడా నాయకులు చర్చించారు. ఇప్పటి వరకు ప్రస్తుత ప్రభుత్వం అభిమానవాదానికి ఉదాహరణలు లేవని, వాస్తవానికి బరియల్ గ్రౌండ్స్ మరియు చర్చిల కోసం స్థలాలు వంటి దీర్ఘకాలసమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని చెప్పారు.

పౌరులందరు పన్ను చెల్లిస్తున్నారని, కానీ ఆలయ నిధుల గురించి కొంతమంది తప్పుడు విశ్లేషణను చేసి బేధాభిప్రాయాలు సృష్టిస్తున్నారని ఈ తప్పుడు వ్యాఖ్యానాన్ని పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.

ఈ అనవసరమైన ఆరోపణలకు స్వస్తి పలకడానికి వీలుగా ప్రభుత్వం ఖాతాల ప్రకటనలను విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. క్రైస్తవులను బలిపశువులుగా చేసే ప్రయత్నాన్ని నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆన్‌లైన్ సమావేశంలో రాష్ట్ర పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు రెవ. ప్రతాప్ సిన్హా, రెవ. జుహాని హాలోనెన్, రాష్ట్ర అధ్యక్షుడు ఎ.ఐ.సి.సిబీ రెవ. నోయెల్ శామ్యూల్ స్టేట్ ప్రెసిడెంట్ ఐపిసి చర్చిలు, ఆర్చ్ బిషప్. రెవ. గోవాడ దివాశిర్వాదం, మాజీ మోడరేటర్ %ఉ% బిషప్ సిఎస్ఐ చర్చిలు, రెవ. డిఎస్విఎస్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి, రెవ్ విన్సెంట్ జకారియా స్టేట్ సెక్రటరీ పాస్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తదిత రులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి, విశాఖజిల్లా సరిహద్దులో

## వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేయాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కొయ్యూరు : తూర్పుగోదావరి, విశాఖజిల్లా సరిహద్దులో వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేయాలని యు.చీడిపాలెం వైసిపి యూత్ లీడర్ దడాల రమేష్ ఆధ్వర్యంలో సోమవారం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యు.చీడిపాలెం వెళ్లాలంటే తూర్పుగోదావరి జిల్లా అడ్డతీగల మండలం వీరవరం మీదుగా వెళ్లాలని, కానీ ఈ వీరవారానికి యు.చీడిపాలెంకు మధ్యలో గొట్టెలపాడు గ్రామంలో చాలా పెద్ద వాగు ప్రవహిస్తుందన్నారు. వర్షాకాలంలో దాదాపుగా మూడు నెలలు ఈ వాగు చాలా ఉధృతంగా ప్రవహించడం వలన లోపల గ్రామాల ప్రజలు రాకపోకలకు అంతరాయం కలగడమే కాకుండా జనజీవనం స్తంభించి పోతుందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో గర్భిణీ, చంటి పిల్లలు మెరుగైన వైద్యం కొరకు బయట హాస్పటల్స్‌కి వెళ్లాలంటే నరకయాతన పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ధైర్యం చేసి వాగు దాటలేక గ్రామంలోనే ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు చాలా ఉన్నాయన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ అధికారులకు, రాజకీయ నాయకులకు మొరపెట్టుకున్నా ఏ మాత్రం ఉపయోగం లేకుండా పోయిందని వాపోయారు. గిరిజనుల ఆశాజ్యోతి అయిన ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మీ ద్వారానే మాకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. కావున దయ చేసి మా ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సరిహద్దు గ్రామమైన గొట్టెలపాడు వాగుపై బ్రిడ్జి మంజూరు చేసి నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీడిపాలెం వైసిపి యూత్ లీడర్స్ పాలగడ్డ కుమార్ రాజా, అంతిరెడ్డి శ్రీనివాసరావు, కిల్లాడి నాగరాజు, బండి గణేష్ పాల్గొన్నారు.

### చోడవరం వికాస పొదుపు సంఘం లో

## మహిళా అకౌంటెంట్ పోస్ట్ కు దరఖాస్తులు స్వీకరణ

చోడవరం : చోడవరం పట్టణంలో కోపరేటివ్ కాలనీ లో గల వికాస పొదుపు సంఘం లో పనిచేసేందుకు లేడీ అకౌంటెంట్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని సంఘ నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునేవారు ఎం కామ్, బీకాం చదవడంతో పాటు మూడు నుంచి ఐదేళ్ల అనుభవం , కంప్యూటర్ నాలెడ్జ్ ఉండాలన్నారు. ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు ఆరు రోజుల లోగా నేరుగా సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# ప్రజల సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వం...

**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణమూర్తి**




విశాఖపట్నం : కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని నరేంద్ర మోడీ పాలన అన్ని విధాలా భ్రష్టు పట్టిందని,ప్రజలపై వివరీతమైన భారాలు మోపుతూ ప్రజాజీవితాన్ని అతలాకుతలం చేస్తూ ప్రజల సంపదను కార్పోరేట్ వర్గాలకు దోచిపెడుతోందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణ మూర్తి విమర్శించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక పాలన, సామాజిక న్యాయం, దళితులపై దాడులు,ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ తదితర డిమాండ్ల సాధనలో భాగంగా సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జె.వి.సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ2014లో అధికారానికి రావడానికి బీజేపీ నరేంద్ర మోడీ దేశ ప్రజలను నమ్మించడానికి అనేక వాగ్దానాలు చేసి అధికారం చేపట్టారని, 60 ఏళ్ళ కాంగ్రెస్ పాలన కుంభకోణాలు, అవినీతి ఊబిలో కూరుకుపోయిందని, మాకు అధికారం ఇస్తే ఈ దేశం ప్రగతి పథంలో నడిపిస్తూ 30 రోజుల్లో అధిక ధరలు తగ్గిస్తామని, అవినీతి ద్వారా విదేశాలకు తరలించిన రూ. 90 లక్షల కోట్ల నల్లధనం తిరిగి తీసుకు వచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు జమ చేస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, అవినీతి లేని పాలన అందిస్తామని, ఇలా ఎన్నో వాగ్దానాలు గుప్పించారు. నాటి వాగ్దానాల అమలు నేటికి నెరవేరలేదని ఆరోపించారు.తమ వాగ్దానాలను నిలబెట్టుకోలేక పోగా ధరలు మరింతగా పెంచారు క్రూడ్ ఆయిల్ ధరలు 140 డాలర్లు ఉన్న దశలో పెట్రోల్ ధరలు రూ. 70/- ఉండగా, నేడు క్రూడ్ ధర 40 డాలర్లకు దిగివచ్చినా పెట్రోల్ 85 రూపాయలకు చరిత్రలో తొలిసారిగా డీజిల్ ధర పెట్రోల్ ధర కన్నా అధికంగా రూ.88/- లకు పెంచి అన్ని వస్తువుల ధరలు పెరిగేందుకు కారణమయ్యారు. వాగ్దానం చేసిన నల్లధనాన్ని వెనక్కి తీసుకురావడం అలావుంచి, దేశంలోని బ్యాంకులను మోసగించిన 36 మంది వేలాది కోట్ల ప్రజల డబ్బుతో విదేశాలకు పారిపోయేందుకు ఎర్ర తివాచీ పరిచి వీడ్కోలు చెప్పారు. వీరిలో అత్యధికులు ప్రధాని మోదీ సొంత రాష్ట్రమైన గుజరాత్ కు చెందిన వారే కావడం దుర్మార్గం అన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు మాట అటుంచి, తమ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించక రైతుల ఆత్మహత్యలు నేటికీ కొనసాగడం విషాదం ఢిల్లీలో, తమిళ రైతుల ఆందోళనలు, వందలాది కిలోమీటర్లు కాలినడకన నాసిక్ నుండి ముంబయి చేరుకున్న వేలాది మహారాష్ట్ర రైతులు, ఢిల్లీ చుట్టుపక్కల పడు రాష్ట్రాలకు చెందిన 103 సంఘాల రైతులనే ఢిల్లీ ముట్టడి రైతుల దీనస్థితికి, వారిలో పెరుగుతున్న అసంతృప్తికి నిదర్శనాలుగా పేర్కొన్నారు. ఏడాదికి రెండు కోట్ల కొత్త ఉద్యోగాల మాట అటుంచి, పెద్ద నోట్ల రద్దు ద్వారా ఉన్న ఉద్యోగాలను కూడా వూడగొట్టారు. నోట్ల రద్దు ద్వారా అవినీతి, నల్లధనం, ఉగ్రవాదం పీచమణుస్తామని, తన మాటను నమ్మమని, 50 రోజుల్లో పరి స్థితులు చక్కదిద్దగలమని శుష్క వాగ్దా నాలు చేశారు. పరిస్థితులు మెరుగు పడకపోగా 125 మంది బ్యాంకు ముందు క్యూలైన్లలో నిలబడి ప్రాణాలు వదిలారు 13 లక్షల చిన్న సూక్ష్మ పరిశ్రమలు మూతపడి 76 లక్షల మంది ఉ ఉపాధి కోల్పోయారు. కరోనాకు ముందే దేశంలో నిరుద్యోగం 45 ఏళ్ల గరిష్ఠ స్థాయికి చేరిందని ప్రభుత్వ లెక్కలే వెల్లడించడం మోడీ ప్రభుత్వ వైఫల్యాలకు చక్కని నిదర్శనం. "ఒకే దేశం- ఒకే పన్ను" పేరుతో అశాస్త్రీయంగా రాష్ట్రాల మెడలు వంచి అమలు లోనికి తీసుకొని వచ్చిన జిఎస్‌టి రాష్ట్రాలను కేంద్రం ముందు బిచ్చగాళ్లను చేయడానికి ఉపయోగపడింది. %+ూ% చట్టప్రకారం ఆదాయం కోల్పోయిన రాష్ట్రాలకు, 2022 వరకు కేంద్రం పరిహారం చెల్లించవలసి ఉంది. కానీ కరోనాను సాకుగా చూపి రూ. 3 లక్షల కోట్లు గాను, రూ.1.35 లక్షల కోట్లు మాత్రమే వసూలు అయింది, ఇది దేవుని చర్య అని, అందువలన పరిహారం చెల్లించలేమని రాష్ట్రాలు అదనంగా అప్పులు చేసుకునేం దుకు సహాయపడగలమని కేంద్ర ఆర్థికమంత్రి చేతులెత్తేశారు. ఫలితంగా ఇప్పటికే సంక్షోభంలో కూరుకుపోయిన రాష్ట్రాలు మరింత ఆర్థిక కష్టాల ఊబిలో కూరుకుపోయాయని అన్నారు. మోడీ ప్రభుత్వం దేశంలో 27 ప్రభుత్వ రంగ బ్యాంకులను నాలుగే నాలుగు బ్యాంకులు గా మార్చడానికి విలీనాలు, ప్రైవేటీకరణ విధానాల ద్వారా ధ్వంసం చేసేందుకు పూనుకుంది. బ్యాంకుల నుండి రుణాలు తీసుకుని ఎగ్గొట్టిన పారిశ్రామికవేత్తలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. కొత్తగా దివాలా చట్టాన్ని తీసుకొని వచ్చి, పారిశ్రామిక వేత్తలు రుణ బాధ్యతల నుండి ఎటువంటి ఇబ్బంది లేకుండా బయటపడేందుకు వీలు కల్పించారు. బ్యాంకుల్లో మొండి బాకీలుగా ఉన్న రూ. 6,27,243 కోట్ల రుణాలు రద్దు చేశారు. మరో పన్నెండు లక్షల కోట్లు నిర్థక ఆస్తులుగా మూలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలు ఆధునిక దేవాలయాలు గా ప్రకటించిన తొలి ప్రధాని పండిట్ నెహ్రూ వాటి స్థాపనకు విశేషంగా కృషి చేశారని పేర్కొంటూ నేడు దేశంలో ఉన్న ప్రముఖ పరిశోధనా సంస్థలన్నీ ఆయన ముందుచూపుతో నెలకొల్పినవే పంచవర్ష ప్రణాళిక రూపకల్పన చేసి ప్రపంచంలో మన దేశానికి గుర్తింపు తీసుకొచ్చిన నెహ్రూను, ఆయన విధానాలను నిరంతరం తన విషప్రచారం ద్వారా బీజేపీ చరిత్రకు వక్రభాష్యం చెప్పేందుకు ప్రయత్నిస్తున్నది. రాజ్యాంగ విలువలు పాతర వేస్తూ మత ప్రాతిపదికన దేశాన్ని దేశ ప్రజలను విభజించేందుకు, ప్రజల మధ్యన శాశ్వత సంఘర్షణలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నది. మతాన్ని, పాలనను మిళితంచేసి సమాజంలో గందరగోళం సృష్టించేందుకు, తన ఎజెండాను అమలు చేసేందుకు ప్రయత్నిస్తోంది. ప్రభుత్వ పాలనా విధానాలను వ్యతిరేకించే వారినందరిని దేశద్రోహులుగా, విదేశీ ఏజెంట్లుగా ముద్ర వేసేందుకు లేక అర్బన్ నక్సలైట్ అనో లేక మరో పేరుతోనో వేధింపులకు గురి చేస్తున్నారు. సాంస్కృతిక, సాహిత్య రంగాలలో గొప్ప పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొని, బీజేపీ పాలనా విధానాలను నిరసిస్తున్న సామాజిక వేత్తలు దబోల్కర్, గోవింద్ పన్సారే, కల్బుర్తి, గౌరీ లంకేష్ వంటి సాహసోపేత వ్యక్తులను హత మార్చడమే కాకుండా, పలు రంగాల ప్రముఖులపై బ్రిటిష్ వారి తరహాలో కుట్ర కేసులు బనాయించి ఏళ్ల తరబడి విచారణ లేకుండా జైల్లో ఉంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి ఎమ్ పైడిరాజు,జిల్లా, నగర కార్యవర్గ సభ్యులు ఎ విమల, చంద్రశేఖర్, లక్ష్మణ రావు, దేవుడమ్మ, వజ్రం, టి.వి.రావు, అప్పన్న, చిరంజీవి, రవి, అమర్, గణపతి, స్వామి, కాసుబాబు, సత్తిబాబు, కాసులరెడ్డి,నుకాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం

## - వైకాపా ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు



అక్కయ్యపాలెం: మహిళా సంక్షేమమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు తెలియజేశారు. వై.యస్.ఆర్ ఆసరా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం షాదిఖాన కల్యాణ మండపంలో 31, 32, 33, 34, 35 వార్డు ల మహిళలలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొని వారి చేతులు మీదుగా ముందుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. మహిళలకు వై.యస్.ఆర్ ఆసరా ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా కెకె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుండి ప్రజా సంక్షేమ మే ద్యేయంగా పని చేస్తున్నారని, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులలో ఉన్న ఇచ్చిన మాట నెరవేర్చి అందరి మన్ననలు చురగొంటున్నారని తెలియజేశారు. అలాగే వైస్సార్ ఆసరా ద్వారా మహిళలు స్వయం శక్తి తో ఎదిగేలా రూపకల్పన చేసి ఆర్థిక సాయం అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోన్-4 కమీషనర్ పి. సింహాచలం, ఏ పి డి పైడితల్లి, మాజీ కార్పొరేటర్లు, కార్పొరేటర్ అభ్యర్థులు, వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు హాజరయ్యారు.




*విశాఖపట్నం జిల్లా ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన బొడ్డేపల్లి కృష్ణారావు అనతికాలంలోనే రూరల్ పోలీస్ విధి విధానాలలో సమూలంగా మార్పులు తీసుకువచ్చి.. మైదాన ప్రాంతాలతో పాటు ఏజెన్సీ ప్రాంతాల్లో ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు అనేక సేవలందిస్తూ పోలీస్ శాఖ పై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని నిలబెడుతూ.. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపుతున్న యంగ్ అండ్ డైనమిక్ పోలీస్ ఆఫీసర్ గా పలువురి మన్ననలను అందుకుంటున్నారు. హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా జగద్గురు శ్రీ కృష్ణ పరమాత్మ ప్రబోధించిన "భగవద్గీత" త్రీడీ ప్రత్యేక శీర్షిక ను ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావుకు అందజేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ యూత్ వింగ్ జాయింట్ సెక్రెటరీ నంబాల రాజేష్ (పెద్ద), మానవ హక్కుల ప్రతినిధి కూన సతీష్ కుమార్.*

## టీమ్ఇండియా తర్వాత కెప్టెన్ కేఎల్ రాహుల్?

న్యూఢిల్లీ :- టీమ్ఇండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ ఆ బాధ్యతల నుంచి తప్పుకొనే సరికి కేఎల్ రాహుల్ తర్వాతి సారథిగా రెడీగా ఉంటాడని మాజీ టెస్టు ఓపెనర్, క్రికెట్ వ్యాఖ్యాత ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డాడు. తాజాగా ఫేస్బుక్లో అభిమానులతో ముచ్చటించిన సందర్భంగా మాజీ క్రికెటర్ ఈ విధంగా పేర్కొన్నాడు. ఈసారి డ్రీమ్ 11 ఐపీఎల్లో కేఎల్ రాహుల్ కింగ్స్ ఎలెవెన్ పంజాబ్ కెప్టెన్గా ఎలా రాణిస్తాడు, అలాగే భవిష్యత్లో భారత్ను ఎలా నడిపిస్తాడనే విషయాలపై చోప్రా స్పందించమని అడగ్గా, దానికి అతడు స్పందిస్తూ.. రాహుల్ సారథిగా అద్భుతంగా రాణిస్తాడనే నమ్మకం తనకుందని చెప్పాడు. ఈ ఐపీఎల్తో కర్ణాటక బ్యాట్స్మన్ సారథిగా ఎలా రాణిస్తాడనే విషయంపై స్పష్టత వస్తుందని, పంజాబ్ను ఎలా ముందుకు తీసుకెళతాడు, ఎలాంటి ప్రణాళికలు అమలు చేస్తాడనే విషయాలపై స్పష్టత వస్తుందని వివరించాడు.

కోహ్లీ, రోహిత్ ఒకే వయసు కలవారని, ఒక స్థాయికి వచ్చేసరికి వారిద్దరూ కెప్టెన్లుగా కనిపించరని మాజీ ఓపెనర్ పేర్కొన్నాడు. కెప్టెన్సీ విషయంలో మాజీ సారథి మహేంద్రసింగ్ ధోనీ ఎలాగైతే జట్టు పగ్గాలను కోహ్లీకి అప్పగించాడో.. అలాగే అతడు కూడా ఏదో ఒక సందర్భంలో ఎవరో ఒకరికి ఇవ్వక తప్పదని చెప్పాడు. అప్పుడు రాహుల్ మాత్రమే ముందు వరుసలో ఉంటాడన్నాడు. ఈ నేపథ్యంలోనే రాహుల్ కెప్టెన్గా ఎలా పనికొస్తాడనే విషయం ఈ ఐపీఎల్తో తెలుస్తుందని చోప్రా అన్నాడు. ఇప్పటివరకూ అతడి ఆట, వ్యవహారశైలిని బట్టి కెప్టెన్గా రాణిస్తాడనే నమ్మకంతో ఉన్నానన్నాడు. మంచి సారథిగా గుర్తింపు సాధిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశాడు. ఇదిలా ఉండగా, మరికొద్ది రోజుల్లో ప్రారంభమయ్యే మెగా ఈవెంట్ కోసం కింగ్స్ ఎలెవెన్ పంజాబ్ ఈసారి గట్టిగానే సాధన చేస్తోంది.

## హరివంశ్ నారాయణ్కు విజయసాయిరెడ్డి అభినందనలు



న్యూఢిల్లీ: ఉప సభాపతిగా ఎన్నికైనా హరివంశ్ నారాయణ్కు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ సభ్యులు విజయసాయిరెడ్డి అభినందనలు తెలిపారు. రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్గా ఇవాళ(సోమవారం) హరివంశ్ నారాయణ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు రాజకీయ నాయకులు, రాజ్యసభ సభ్యులు శుభకాంక్షలు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో విజయసాయి రెడ్డి కూడా ఆయనకు శుభకాంక్షలు తెలిపారు. అధికార, విపక్షాలకు మధ్య సమతుల్యం పాటించినప్పుడే ఛైర్మన్, డిప్యూటీ ఛైర్మన్గా విజయవంతం అవుతారని విజయసాయిరెడ్డి అన్నారు. గతంలోనూ డిప్యూటీ ఛైర్మన్గా హరివంశ్ ఎన్నికయ్యారని, వైఎస్సార్ సీపీ లాంటి ప్రాంతీయ పార్టీలకు ఆయన మంచి సమయం కేటాయించారని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

### సచివాలయ ఉద్యోగ పోటీ పరీక్షలు

## సజావుగా నిర్వహించాలి

### అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగరాదు

### జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి



భీమునిపట్నం : సచివాలయ ఉద్యోగ పోటీ పరీక్షలు సజావుగా నిర్వహించాలి అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగరాదని జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సచివాలయ ఉద్యోగ పోటీ పరీక్షల నిర్వహణ కు జిల్లా లోని గ్రామీణ ప్రాంతానికి నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న జాయింట్ కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి సోమవారం నాడు 2 వ క్లస్టర్ లోని భీముని పట్నం మండలం లోని 6 పరీక్షా కేంద్రాల ను తనిఖీ చేసి, అధికారులకు పలు సూచనలు చేశారు.

భీమిలి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, సెయింట్ ఆన్స్ స్కూ ల్, అమేయ పబ్లిక్ స్కూల్, చిట్టి వలస లోని శారదా పబ్లిక్ స్కూ ల్, జిల్లా పరిషత్ హైస్కూ ల్, కుమ్మరిపాలెం లోని తిరుమల హైస్కూలు పరీక్షా కేంద్రాల ను సందర్శించారు.కేంద్రాలలో ఫర్నీచర్, విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు, మరుగుదొడ్లు, శానిటేషన్ లను పరిశీలించారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించాలని తెలిపారు.అభ్యర్థుల ను తనిఖీ చేసే గదులను, సామానులు భద్రపరిచే గదులను పరిశీలించారు. అనంతరం భీమిలి పోలీసు స్టేషన్ లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమును సందర్శించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, సిసిటీవీ ల నిఘా పటిష్టం చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భీమిలి జోనల్ కమీషనర్ సీహెచ్ గోవింద రావు, తహసీల్దార్ వెంకటేశ్వర రావు, ఎంపీడీఓ వెంకట రమణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చినజీయర్ స్వామికి టీటీడీ ఛైర్మన్ పరామర్శ



తిరుమల : శ్రీత్రిదండి చినజీయర్ స్వామిని టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఆదివారం హైదరాబాద్లో పరామర్శించారు. శుక్రవారం రాత్రి చినజీయర్ స్వామి మాతృమూర్తి అలిమేలుమంగ తాయారు పరమపదించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సుబ్బారెడ్డి జీయర్ ఆశ్రమానికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు. ఆయన మాతృమూర్తి మరణంపై సంతాపం వ్యక్తం చేశారు.

# 25 మంది ఎంపీలకు కరోనా పాజిటివ్

దిల్లీ: దేశంలో కరోనా వైరస్ ఉద్ధృతి కొనసాగుతోంది. సామాన్యుడిని మొదలుకొని ప్రముఖుల దాకా అందరికీ ఈ మహమ్మారి వ్యాపిస్తోంది. తాజాగా మరో 25మంది ఎంపీలు కరోనా బారినపడ్డారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం సందర్భంగా ఈ నెల 12న పార్లమెంట్ ఆవరణలో లోక్సభ, రాజ్యసభ సభ్యులకు కొవిడ్ టెస్ట్లు చేయించగా.. నివేదికలు వచ్చాయి. వీరిలో 17 మంది లోక్సభ సభ్యులు, ఎనిమిది మంది రాజ్యసభ సభ్యులకు వైరస్ సోకినట్లు నిర్ధారణ అయింది. కరోనా బారిన పడిన లోక్సభ సభ్యుల్లో వారిలో అధికార భాజపాకు చెందిన వారు 12 మంది సభ్యులు కాగా.. వైకాపాకు చెందిన ఇద్దరు, శివసేన, డీఎంకే, ఆర్ఎల్పీ పార్టీలకు చెందిన ఒక్కో ఎంపీ చొప్పున ఉన్నారు.

వైకాపాకు చెందిన ఇద్దరు ఎంపీల్లో అరకు ఎంపీ మాధవి,




చిత్తూరు ఎంపీ రెడ్డప్ప ఉండగా.. భాజపాకు చెందినవారిలో అనంత్కుమార్ హెగ్డే, మీనాక్షీ లేఖి తదితరులు ఉన్నారు. పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో సభ్యులందరూ కరోనా పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని లోక్సభ, రాజ్యసభ సచివాలయం నిబంధన విధించిన విషయం తెలిసిందే. దీంతో పార్లమెంట్ రిసెప్షన్ వద్ద ఉభయ సభల సభ్యులు, అధికారులు, మీడియా సిబ్బందికి కొవిడ్ పరీక్షలు నిర్వహించగా.. మొత్తం 56 మందికి పాజిటివ్గా నిర్ధారణ అయింది.

ఇప్పటివరకు దేశ వ్యాప్తంగా ఏడుగురు కేంద్రమంత్రులు, 25 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు కరోనా బారినపడ్డారు. వీరిలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఉన్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందే ఆయన మరోసారి వైద్య పరీక్షల కోసం ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. ఈ వైరస్ బారిన పడి ఒక ఎంపీ, పలువురు ఎమ్మెల్యేలు ప్రాణాలు కోల్పోయారు.

# రమేష్ ఆస్పత్రిపై విచారణకు సుప్రీం గ్రీన్సిగ్నల్

### ఏపీ హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే....



న్యూఢిల్లీ : పదిమంది కరోనా బాధితుల మృతికి కారణమైన విజయవాడ రమేష్ ఆస్పత్రిపై చర్యలు తీసుకునేందుకు సుప్రీంకోర్టు గ్రీన్సిగ్నల్ ఇచ్చింది. స్వర్ణ ప్యాలెస్ ఘటనలో రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేపట్టవచ్చని స్పష్టం చేసింది. ఈ మేరకు ఏపీ హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ప్రమాద కారకులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్పై సోమవారం జస్టిస్ నారీమన్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపిస్తూ.. దర్యాప్తుపై ఏకపక్షంగా నిషేధం విధించడం సరికాదన్నారు. ఆస్పత్రి నిర్లక్ష్యం వల్ల 10 మంది కరోనా పేషెంట్లు చనిపోయారని వివరించారు. రమేష్ ఆస్పత్రి యాజమాన్యం దర్యాప్తునకు సహకరించడం లేదని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దర్యాప్తు సాగే విధంగా హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించాలని న్యాయవాది వాదించారు. పిటిషనర్ వాదనతో ఏకీభవించిన న్యాయస్థానం.. ఏపీ ప్రభుత్వానికి గ్రీన్సిగ్నల్ ఇచ్చింది. డాక్టర్ రమేష్ కేసులో విచారణ జరపొచ్చని తెలిపింది. దర్యాప్తునకు డా.రమేష్ పూర్తిగా సహకరించాలని ఆదేశించింది. అయితే రమేష్ అరెస్ట్పై సాక్ష్యాల ఆధారంగా హైకోర్టు నిర్ణయం తీసుకోవచ్చిన ధర్మాసనం అభిప్రాయపడింది. కాగా రమేష్ ఆస్పత్రి యజమాని డాక్టర్ రమేష్ ప్రమాదం జరిగినప్పటి నుంచి పరారీలో ఉన్న సంగతి తెలిసిందే. హైకోర్టు ఆయనకు, మరో డైరెక్టర్ సీతా రామ్మోహన్ రావులను అరెస్టు చేయకుండా స్టే ఇచ్చింది. దీనిని సవాలు చేస్తూ గత గురువారం ఏపీ సర్కార్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. తాజా సుప్రీంకోర్టు నిర్ణయంతో ఏపీ పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. దోషులను కోర్టు నిలబెట్టే విధంగా విచారణ జరుపనున్నారు.

## క్వారీలు, క్రషర్లకు అన్ని అనుమతులు ఉండాలి



విశాఖ రూరల్ : చోడవరం సర్కిల్ పరిధిలో ఉన్న క్వారిస్ మరియు క్రషర్ లు తనిఖీలు చేసిన పోలీస్ అధికారులు. దేవరపల్లిలోని తెనుగుపూడి,వాకపల్లి వి.ఆర్.పురం. వి.మాడు గులలో ఏ.వీరనారాయణమ్ చిన్నగొంగెడ్డ. ఏ.కోడూరు, కె.కోటపాడు మరియు చీడికాడలో ఉన్న క్వారిస్ మరియు క్రషర్ లపై ప్రభుత్వ అనుమతులు మరియు నిబంధనలు ప్రకారం జరుగుతున్నది లేనిది సంబంధిత ఎస్ఐలు తనిఖీలు చేసారు.



VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com